
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వాములు కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సురేష్ కమ్యూనికేషన్స్ CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు | ఎ.ఎస్.యం రిజిస్ట్రేషన్, & రెన్యూవల్
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్ | రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా | బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్
ఆర్.టి.ఎ సర్వీసెస్ | ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
జి.యస్.యం. బి.ఎస్ | లైఫ్ సర్టిఫికెట్లు
డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03



| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 25 | సంచిక : 125 | ది. 18-8-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| | Vol.No : 25 | Issue No : 125 | Date : 18-8-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

- నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్ లైన్‌లోనే
- డీఎస్సీపై వైసీపీవి హిట్ అండ్ రన్ చర్యలు
- ఒడిశా కూలీలు, 90 ఏళ్ల జగన్ జెస్సీలతో ఫేక్ ప్రదర్శనలు
- ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని వైసీపీకి సవాల్
- శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు ప్రసంగం

**అమరావతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతి మండలానికి ఓ జూనియర్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019-24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై దబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు పెంచాలనే లక్ష్యంతో గతంలో డ్రై రేషన్ కూడా అందించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా రాష్ట్రంలో నాడు టీడీపీనే ప్రవేశపెట్టింది. ఇంటర్ విద్య వరకూ ఈ పథకాన్ని విస్తరించాం. మహిళలకు విద్యలో కూడా రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయం తీసుకున్నాం. ఉపాధ్యాయుల బదిలీని పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేకంగా ఓ చట్టమే తీసుకువచ్చాం. గడచిన 30 ఏళ్లుగా విద్యారంగంలో వినూత్న సంస్కరణల ద్వారా మార్పులు తెచ్చాం. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలు సహా పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. 2019-24 మధ్య 10-12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు రావటం మానేశారు. అందుకే తల్లికి వందనం పేరిట పిల్లలందరికీ ఆర్థికసాయం అందించేలా మేం నిర్ణయం తీసుకుని అమలు చేశాం. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచటంతో 1 లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు వచ్చారు. "అని ముఖ్యమంత్రి అన్నారు.



**డీఎస్సీ నియామక ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే..** "గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం. జోనల్, రాష్ట్రస్థాయి కమిటీతో పాటు అప్పిలేట్ అథారిటీని కూడా పెట్టి ఫిర్యాదులను పరిష్కరించాం. స్పోర్ట్స్ కోటా కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనల్నే అమలు చేశాం. ఉద్యోగాలు వచ్చిన వారంతా అత్యుత్తమ ప్రతిభ కలిగిన వ్యక్తులు, ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నారు. మెగా డీఎస్సీ ద్వారా తమ కష్టానికి ఫలితం దక్కిందని టీచర్లు చెప్పారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే రిజల్ట్స్ ఇచ్చాం. ఎంపిక ప్రక్రియ అంతా ఆన్ లైన్‌లోనే ఉంది. ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుంది.? ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. నోటిఫికేషన్‌లో నియామక ప్రక్రియలో ఒక్క డీవియేషన్ కూడా లేదు. లిటిగెంట్ పార్టీకి చెందిన వ్యక్తులు వందల కేసులు వేసి అడ్డంకులు సృష్టించారు. అధికారికంగా వివరణ ఇచ్చినా రోజుకో కుట్ర చేస్తూనే ఉన్నారు. డీఎస్సీపై గొడ్డలిపార్టీ ఒడిశా కూలీలతో ,90 ఏళ్ల జగన్ జీ వ్యక్తులతో ధర్నాలు చేయించింది. ఈ ఆరోపణల్ని ఇక సహించలేక ఇప్పుడు టీచర్లే రోడ్డుపైకి వచ్చారు. మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో పెద్ద ఎత్తున టీచర్లు ఆందోళన చేశారు. పిల్లలకు పాఠాలు చెబుతూ, ప్రతిభను కించ పరిస్తే గుణపాఠం కూడా చెబుతామని వారు నినదించారు"అని ముఖ్యమంత్రి అన్నారు.

# ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి

- అసెంబ్లీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- చర్చల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు అనుసరించాలి
- అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా జనసేన లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు, జనసేన లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ నాదెండ్ల మనోహర్

**అమరావతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** 'అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరఫున జనసేన బలమైన గొంతు వినిపించాలి. అసెంబ్లీ జరిగే ప్రతి నిమిషం విలువైనదే. ప్రజలకు సంబంధించిన సమస్యలను, ఇబ్బందులను ప్రజాప్రతినిధులుగా బాధ్యతగా సభ ముందుకు తీసుకురావాలి. వివిధ అంశాలపై జరిగే చర్చల్లో జనసేన పార్టీ ప్రజాప్రతినిధులంతా పాల్గొనాల'ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు, జనసేన లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి తీవ్ర జ్వరం ఉండటం మూలంగా సభకు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి అందించే సూచనలు అనుసరిస్తూ సభా కార్యక్రమాలలో పాలుపంచుకుందాము అన్నారు. శాసనసభ వర్షకాల సమావేశాలు సోమవారం మొదలైన సందర్భంగా సభలో జనసేన పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, సభ్యులు వ్యవహరించాల్సిన తీరుపై జనసేన లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని మంత్రి కందుల దుర్గేష్ , ఎమ్మెల్సీ నాగబాబు గారితో కలిసి మనోహర్ సోమవారం అసెంబ్లీలోని జేఎల్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారం దొరుకుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో సభలో జనసేన సభ్యులందరం హుందాగా, క్రమశిక్షణగా నడుచుకోవాలి. చర్చ సందర్భంగా ప్రతి విషయం మీద లోతుగా అధ్యయనం చేసి సభలో మాట్లాడాలి. అలాగే నియోజకవర్గాల్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించేలా ప్రజల గళం కావాలి. రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం రాష్ట్రంపై ఉండే అవకాశం కనిపిస్తోంది. నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య, సాగునీటి సమస్యలను సభలో చర్చించేందుకు సమాయత్తం కావాలి. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా పనిచేయాలి. వివిధ కీలక అంశాల మీద సభలో జరిగే చర్చలో జనసేన పార్టీకి కేటాయించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మండలి సమావేశాలకు వైసీపీ వచ్చినా, సభను సజావుగా జరగకుండా అడ్డుపడటమే వారి ఉద్దేశంగా కనిపిస్తోంది. అక్కడ కూడా ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. అన్ని చర్చల్లో పాల్గొవాలి. శాసనసభ, మండలి జరిగే అన్ని రోజుల్లో జీరో అవర్ నుంచి ప్రశ్నోత్తరాలకు, చర్చలకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉండాలి" అని సూచించారు. సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



# మరో 3 డీఎస్సీలు నిర్వహిస్తాం... విద్యావ్యవస్థను బలోపేతం చేస్తాం

## -మెగా డిఎస్సీపై ఆరోపణలపై శాసనసభలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రకటన

**అమరావతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** గొడ్డలిపార్టీ అధ్యక్షుడికి చాలెంజ్ చేస్తున్నా. ప్రెస్ మీట్ ఎందుకు హౌస్ కు రమ్మనండి. టైమ్, డేట్ మీరు ఫిక్స్ చేయండి, డిబేట్ కు నేను రెడీ. హౌస్ లోపల అయినా, బయట అయినా నేను రెడీ. నేను పారిపోవడం లేదు, మీలాగా నాపై సిబిఐ, ఈడి కేసులు లేవు. నేను బెయిల్ పైన లేను. సభకు రండి, చర్చిద్దాం- అంటూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెగా డిఎస్సీ 2025పై వస్తున్న ఆరోపణలకు ఆయన అసెంబ్లీలో సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రకారం పారదర్శకంగా వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేస్తున్నాం. దీనిని తప్పు అని తప్పుడు ఆరోపణలు చేస్తూ అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని ప్రశ్నిస్తే ఊరుకోం.. మరో 3 డిఎస్సీలు పారదర్శకంగా నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తాం.



**ఈ స్టేట్ మెంట్ ప్రజల కోసం మాత్రమే...** ఈ స్టేట్ మెంట్ ప్రతిపక్ష పార్టీకి సమాధానం కాదు, ఒక మంత్రిగా ఆంధ్రరాష్ట్ర ప్రజలకు డిఎస్సీ ఎలా నిర్వహించామో తెలియజేయాల్సిన బాధ్యత నాపై ఉన్నందున ఈ ప్రకటన చేస్తున్నా. డిఎస్సీని పారదర్శకంగా ఎలా నిర్వహించామో, రాబోయే రోజుల్లో ఎలా ముందుకు తీసుకెళ్లబోతున్నామో పుస్తకరూపంలో సభ్యుల ముందు ఉంచాం. దాంతోపాటు మెగా డిఎస్సీపై ఉన్న అపోహలు -- వాస్తవాలను పొందుపరిచాం. అంతేకాకుండా స్పోర్ట్స్ కోటా గురించి డీటైల్డ్ గా సమాధానం ఇవ్వడం జరిగింది. డిఎస్సీ నిర్వహణను ఒక బాధ్యతగా ప్రజాప్రభుత్వం తీసుకుంది. 2024 ఎన్నికలకు ముందు టిడిపి, జనసేన, బిజెపిలు కలసికట్టుగా ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. మొదటిది మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ఆనాడు హామీ ఇచ్చాం. అందులో భాగంగా డిఎస్సీ-2025 ద్వారా 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ప్రకటించాం. దీనికోసం 3,36,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. మొత్తం ప్రక్రియను 148రోజుల్లో పూర్తిచేయడం జరిగింది.

**ఎన్టీఆర్ హయాం నుంచి చంద్రబాబు వరకు..** ఎన్టీఆర్ గారి నాయకత్వంలో 1983లోనే మధ్యాహ్న భోజన పథకం తీసుకువచ్చారు. బీసీలు, ఎస్సీల కోసం వేర్వేరుగా ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసింది అన్న ఎన్టీఆర్. మహిళల కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలంటే టీచర్ రిక్రూట్ మెంట్ చేయాలని నిర్ణయించారు. టీచర్ నియమాకం, బదిలీ గతంలో జడ్ పి చైర్మన్ చేతిలో ఉండేది. పంచాయితీరాజ్ వ్యవస్థలో ఉన్న వారందరినీ గవర్నమెంట్ సిస్టమ్ లోకి తీసుకొచ్చి ఎప్పుడూ లేనివిధంగా పకడ్బందీగా నియామకాల ప్రక్రియ చేపట్టడం జరిగింది. అంతేగాకుండా మహిళలకు డిఎస్సీలో 33శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత టిడిపిది. కౌన్సిలింగ్ విధానం ద్వారా టీచర్ ట్రాన్స్ ఫర్స్ ను పారదర్శకంగా ఆనాడు చేపట్టడం జరిగింది.

**టిడిపి హయాంలోనే 1.80లక్షల టీచర్ పోస్టులు..** 1994లో డిఎస్సీ విధానం తీసుకువచ్చాం. అప్పటినుంచి ఒక్క టిడిపి హయాంలోనే 1.80లక్షలమంది టీచర్లను నియమించాం. అదీ ప్రభుత్వ పాఠశాలలపై మాకున్న చిత్తశుద్ధి. 2019-24వరకు ఒక్క టీచర్ రిక్రూట్ మెంట్ జరగలేదు. 12లక్షలమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. ఉపాధ్యాయులను మనందరం గౌరవించాలి. ఉపాధ్యాయులను ఈరోజు కూటమి ప్రభుత్వం సింగపూర్, ఫిన్లాండ్ కు శిక్షణ కోసం పంపితే, గతప్రభుత్వం టీచర్లను ఏకంగా వైన్ షాపుల ముందు నిలబెట్టింది. గత ప్రభుత్వం తెచ్చిన జిఓ 117 వల్ల ప్రభుత్వ పాఠశాలలు చాలా తీవ్రంగా నష్టపోయాయి.

**BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XVI ADDITIONAL DISTRICT JUDGE AT NANDIGAMA**

M.V.O.P. No:15 of 2023

Between:

Kotte Haiimavathi and 2 others

------PETITIONER

And

Pesara malli Rajyamma and 2 others

R3/Proposed Respondent.

Kukkamudi Nageswara Rao @ Israyel., S/o Daau, 19 years, Driver of the crime vehicle bearing No.AP 39 GM 4877, Indian, New Harijanawada, Shanagapadu Village, Penuganchiprolu Mandal, N.T.R District.,

పై నెంబరు MVOP లో మీరు ప్రతివాదులు అయివుండికు ఎన్ని మార్లు దావా నోటీసులు పంపించి యున్నను సమన్లు అమలు జరగనందున పై కోర్టు వారు పైప్రతివాదులకు దావాలో సమన్లు అమలుజరుపుటకు పత్రికా ముఖముగా ప్రచురణ పంపించుట ద్వారా సమన్లు అమలు చేయవలెనని ఆదేశించి యున్నారు. కావున పయిన తెలియజేసిన ప్రతివాదులు శ్రీ కోర్టు వారి ముందు హాజరు అవుటకు 3/09/2026 తేదికి వాయిదా వేసి వున్నారు కావున పై ప్రతివాదులు వాయిదా తేదీన శ్రీ కోర్టుకు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి తమకు గల ఆక్షేపణలు కోర్టు వారికి తెలియ చేసుకొనగలందులకు లేని యెడల తమ పరోక్షమందు తీర్మానము చేయబడును శ్రీ . కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రచురణ ప్రచురించట మైనది.

**శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో...**

ఇట్లు

**షేక్ కరిముల్లా**

**N.ఆషా లత**

షేక్ సమీర్ బడేమియా

షేక్ జాన్ బాషా

న్యాయవాదులు

నందిగామ

Cell :9949119011

## ప్రకటన

**IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA**

O.S No. 953/2024

BETWEEN:

Dharmavarapu Satyavathi

--------Plaintiff

And

Deepthi Mahanti Santha Kumari

--------Defendant

**Defendant:**

Deepthi Mahanti Santha Kumari, W/o (Late) Suribabu, D.No.41-10-13, Kollavari Street, Krishna Lanka, Vijayawada-520013.

ఇందలి పైన తెలిపిన కేసులో మీరు ప్రతివాదిగా ఉన్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం ది 03.09.2026 వ తేదీన పై తెలిపిన కోర్టు నందు వాయిదా అయి ఉన్నది. కావున ప్రతివాది అయిన మీరు సదరు వాయిదా నాడు ఉదయం 10:30 నిమిషాలకు స్వయంగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కాగలరు. అట్లు హాజరు కాని పక్షంలో పై కేసు (O.S. No. 953/2024) మీ పరోక్షము నందు విచారించి తీర్మానింపబడును.

**//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//**

**వాయిదా తేదీ: 03.09.2026**

**నోరి శ్రీధర్**

**వి.లక్ష్మీనారాయణ**

**అడ్వకేట్స్**

**29-13-18, కాళేశ్వరరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ-2**

**సెల్ : 9848536066**

**మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

**O.S. No.1309/2020**

Between :

Canara Bank
Gandhi Nagar Branch
Vijayawada Rep By Its
Branch Manager

--------Plaintiff

And

Kolli Srinivas S/o Narasaiah
R/o D.No: 12-334/2,
Amara Reddy Nager
Tadepalli, Tadepalli Mandal,
Guntur District

--------Defendant

పై నంబరు దావా వాది బ్యాంకు వారు మీపై రూ.1,90,500-00 ల్కు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు పైకోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకునే నిమిత్తము ది.25-08-2026వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గాని లేక లేక న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**ఇట్లు**

**శ్రీ దాసుత్రివిక్రమవ్యాస్**

**వాది బ్యాంకు తరపు న్యాయవాది**

**స్వామి వీధి, గాంధీనగరం, విజయవాడ-520003**

**సెల్ నెం: 6281451118**

**విజయవాడ**

**10-08-2026**

# బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలుగా డీ పురందేశ్వరి

- తెలంగాణ బిజెపికి బిగ్ షాక్.
- జాతీయ స్థాయిలో తెలంగాణ కు ఉన్న రెండు పదవులూ పాయే..!

**న్యూఢిల్లీ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన కొత్త టీం ను రెడీ చేసుకున్నారు. తాజాగా బిజెపి జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో ఏపీకి అవకాశం దక్కగా తెలంగాణకు మొండిచేయి లభించింది. భారతీయ జనతా పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. బిజెపి ఉపాధ్యక్షులుగా 13మంది సీనియర్లకు అవకాశం దక్కింది. వీరిలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ కూతురు, రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఒకరు. ఇప్పటికే ఎంపీగా కొనసాగుతున్న ఆమెకు బిజెపి కీలక బాధ్యతలు అప్పగించింది. ఇక ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన మరో నాయకుడు రామ్ మాధవ్ కు కూడా బిజెపి ఉపాధ్యక్ష పదవి దక్కింది. అయితే ఆయనను డిల్లీ కోటాలో ఈ బాధ్యతలు అప్పగించింది బిజెపి. అమలాపురంకు చెందిన ఆయన ప్రస్తుతం జాతీయ స్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన బిజెపి ఉపాధ్యక్షుడిగా నియమించింది. ఇక బిజెపి జాయింట్ కోఆర్డినేటర్ గా ఏపీకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డికి అవకాశం దక్కింది. ఇప్పటికే రాష్ట్ర బిజెపిలో కీలకంగా వ్యవహరిస్తున్న ఈయనకు ప్రమోషన్ కల్పిస్తూ కేంద్ర కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఇలా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ముగ్గురు నాయకులకు నితిన్ నబీన్ టీమ్ లో చోటు దక్కింది. ఆంధ్ర ప్రదేశ్ తో పోలిస్తే తెలంగాణలోనే బిజెపి స్ట్రాంగ్ గా ఉంది.ఇక్కడ 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇలాంటి రాష్ట్రానికి కేంద్ర కార్యవర్గంలో చోటు దక్కలేదు. ఒక్కరంటే ఒక్క నాయకుడికి కూడా జాతీయ స్థాయిలో పనిచేసే అవకాశం కల్పించలేదు అదిష్టానం. ఉన్న రెండు పదవులను కూడా తొలగించింది.బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలికి ఇంతకాలం డికె. అరుణ కొనసాగారు. అలాగే బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా డా. లక్ష్మణ్ కొనసాగారు. వీరిద్దరినీ ఆ పదవుల నుండి తొలగించింది బిజెపి...వీరి స్థానంలో కొత్తవారిని నియమించ లేదు. వీరిని కొనసాగించకపోగా కొత్తవారికి అవకాశం కూడా ఇవ్వలేదు. ఇది బిజెపి తెలంగాణ శ్రేణులను షాకింగ్ కి గురి చేసింది.



# ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు నియామకం

- క్యాబినెట్ హోదా కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు
- త్వరలో నియామక బాధ్యతలు చేపట్టనున్న నాగబాబు

**అమరావతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం, అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్)' ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగేంద్రరావు ( నాగబాబు) ని నామినేట్ చేస్తూ రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ G.O.Rt.No.93, తేదీ 17-08-2026ను జారీ చేసింది. ఈ నియామకంతోపాటు, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నాగేంద్రరావు కి క్యాబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2047 నాటికి 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్‌లో అటవీ పరిరక్షణ, పచ్చదనం పెంపు కలిపి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతానికి పెంచడం ఏపీ గ్రీన్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని 2047 నాటికి సాధించే దిశగా ఏపీ గ్రీన్ పనిచేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేయడానికి ఏపీ గ్రీన్ గవర్నింగ్ బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు జిల్లాస్థాయిలో పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.



# వైసీపీ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ పి ఎల్ పి యాదవ్ కు చిరు సత్కారం



మార్కాపురం,ఆగష్టు 17 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనటువంటి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ ను ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు మార్కాపురం లోని యాక్సిస్ బ్యాంక్ ఆవరణలో ఉన్నటువంటి ఒక ప్రైవేటు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగొండపాలెం శ్రీ వంటేరు నాగేశ్వరరావు యాదవ్ షేక్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ సాహితీ మహోత్సవంలో అలై డాక్టర్ తురగా సూర్యారావుకు అక్షరశ్రీ అవార్డు



కాకినాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : విశ్వ సాహితీ కళా వేదిక ప్రథమ వార్షికోత్సవం తాడేపల్లిగూడెం గమిని ఫంక్షన్ హాల్ లో వ్యస్థాపక అధ్యక్షురాలు కొల్లి రమావతి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అతిరధులు,కవులు హాజరయ్యారు ముఖ్య అతిథిగా గజల్ శ్రీనివాస్ హాజరై తెలుగు భాష మీద ఉన్న అభిమానంతో భవిష్యతుపై గజల్స్ వినిపించి అందరి మనసులు దోచుకున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అలై డా తురగా సూర్యారావుకు దుశ్శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి అక్షర శ్రీ అవార్డు తోపాటు రాష్ట్ర కార్యదర్శిగా నియమించి సత్కరించారు. రమావతి అతిథులు సన్మాన గ్రహీత మాట్లాడుతూఈ అవార్డు నాకు తెలుగు అన్న అక్షరంపై అవార్డు రావడం చాల అదృష్టంగా భావిస్తున్నాను నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఈ అవార్డు అంకితం చేస్తున్నాను, నాకు అవార్డు ఇచ్చిన మా సోదరి రమావతి ని జీవితాంతం గుర్తు చేసుకుంటు ఉంటానని తురగా సూర్యారావు అన్నారు.తురగాకు అక్షరశ్రీ అవార్డు లభించినందుకు పోస్టల్ సిబ్బంది, పెన్సనర్లు సత్కళావాహిని కమిటీ సభ్యులు, అల్లూరి సీతారామరాజు కళా వేదిక కమిటీ సభ్యులు, కళాకారులు, అభిమానులు తురగా ను అభినందించినారు.

# విధి నిర్వహణలో సొమ్మసిల్లిన ఉత్తమ వీఆర్వో అవార్డు గ్రహీత పార్థసారధి



విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి అధ్యక్షతన జరుగు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ విఆర్వో అవార్డు గ్రహీత పార్థసారథి విధి నిర్వహణలో సొమ్మసిల్లటం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన మండల తాసిల్దార్ ఉన్నత వైద్యం కొరకు తరలించడం జరిగింది.

# లయన్స్ ఉచిత కంటి వైద్య శిబిరం







విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) : స్థానిక లయన్స్ క్లబ్ నందు నూజివీడు అమెరికన్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ పి విజయలక్ష్మి రోగులకు వైద్య సేవలు అందించారు. లైన్స్ మల్టీ సర్వీస్ కమ్యూనిటీ హాల్ నందు జరిగిన వైద్య శిబిరాన్ని లయన్ జే ఎన్ శంకరగుప్త ప్రారంభించారు. గౌరవ అతిథులుగా లయన్ తోట పద్మనాభరావు లయన్ డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు లయన్ డాక్టర్ వీర్ల కుమార్ పాల్గొన్నారు. నూజివీడు మెమోరియల్ హాస్పిటల్ అమెరికన్ హాస్పిటల్ నందు ఆపరేషన్లకు అర్హత పొందిన వారికి ఉచితంగా చేయటం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ విస్సన్నపేట అధ్యక్షుడు డాక్టర్ ఎం శ్రీనివాసరావు కార్యదర్శి సిజేడబ్ల్యూకే( జాన్ )బాబు, కోశాధికారి జే అప్పారావు, క్యాంపు చైర్మన్ టీ వెంకటరెడ్డి, ఆర్ వెంకటేశ్వర రెడ్డి, సీతారెడ్డి సూరి రాజు తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో ఉచిత పర్మినెంట్ డయాబెటిక్ క్లినిక్ ను తోట పద్మనాభరావు ప్రారంభించారు. స్థానిక పల్స్ కేర్ ఆస్పటల్ డయాబెటిక్ డాక్టర్ కొత్తగుండ్ల రాజగోపాల్ డయాబెటిక్ పరీక్షలు జరిపి ఉచితంగా మందుల అందించారు. క్యాంపు చైర్మన్ లయన్ జెటి రాజేంద్రప్రసాద్ లయన్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు శ్రీలక్ష్మి ఘనత

● రాష్ట్ర-జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారిణి.. ఢిల్లీ ఎర్రకోట వేదికపై



ఉప్పలపాడు,ఆగష్టు 17 (వార్తాప్రభ) : గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, ఉప్పలపాడు గ్రామానికి చెందిన తాడిబోయిన శ్రీలక్ష్మి క్రీడలు, విద్య, సామాజిక సేవల్లో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన తాడిబోయిన శ్రీలక్ష్మి స్కూల్ ఫస్ట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఇంటర్ రెండవ సంవత్సరం చైతన్య స్కూల్లో చదువుతోంది.

**క్రీడా రంగంలో..** తాడేపల్లిగూడెం, కర్నూలు, అనంతపురం నరసరా వుపేట వినుకొండ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంది. తాడేపల్లిగూడెంలో జరిగిన పోటీల్లో ఆమె టీమ్ వెండి పతకం సాధించింది. బీహార్, అనంతపురంలో జాతీయ స్థాయి ఫుట్ బాల్‌లోను, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన నేషనల్ ఉమెన్స్ ఫుట్‌బాల్ గేమ్ లోను పాల్గొని ప్రతిభ చాటింది. ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్

**సామాజిక సేవలో..** బాలల పంచాయతీ సభ్యురాలిగా ఉన్న శ్రీలక్ష్మి, బాలల హక్కులు, బాల కార్మికుల సమస్యలపై ఢిల్లీలో జరిగిన సెమినార్‌లో పాల్గొని అధికారులతో చర్చించింది. ఈ వేదిక ద్వారా ఆమెలో ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపింది.

**ప్రత్యేక గుర్తింపు..** ప్రేరణ ప్రోగ్రాం కింద కేంద్రీయ విద్యాలయం ద్వారా సెలెక్ట్ అయ్యి, ప్రధాని నరేంద్ర మోదీ చదివిన గుజరాత్‌లోని ఓడోదర స్కూల్లో వికసిత్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ పొందింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు ప్రత్యేక ఆహ్వానితురాలిగా న్యూఢిల్లీ ఎర్రకోట వేడుకల్లో పాల్గొంది.

**లక్ష్యం:** భవిష్యత్తులో డిగ్రీ చేసి సివిల్స్ ప్రిపేర్ అయ్యి దేశానికి సేవ చేయాలనేది శ్రీలక్ష్మి లక్ష్యం.

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ దివ్య ప్రతిష్టకు పోటెత్తిన భక్తులు



విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేద పండితుల నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో ప్రతిష్ఠించారు. శుక్రవారం మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో గ్రామ పొలిమేరలకు తలతోరణాలు కట్టుట ఉదయం 10 గంటలకు విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై పుణ్యాహవాచనము పంచ గవ్య ప్రాచన, రక్షాబంధనం దీక్షాధరణ గోపూజ అఖండ దీపారాధన , శనివారం అమ్మవారికి జలాధివాసం క్షీరాధివాసం భక్తులందరూ అభిషేకం స్వయంగా చేసుకునే అవకాశం సాయంత్రం ఐదు గంటలకు అవహేత దేవతా హోమములు దాన్య ఆదివాసం పుష్పాదివాసం శయ్యధివాసం నీరాజనం మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలతో శనివారం పూజలో పూర్తి కావడం జరిగింది. ఆదివారం ప్రాతఃకాల ప్రార్ధనలు ప్రాతకాల హోమములు గర్తాన్యాసములు అనంతరం స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ పరాభవ నామ సంవత్సరశీ హస్తా నక్షత్ర యుక్త తులా లగ్నమందు( ఆదివారం) ఉదయం పది గంటల 50 నిమిషాలకు శ్రీ జలాదుర్గ స్వరూపిణి అయిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ప్రతిష్టాను మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో ప్రతిష్ఠించారు. పూర్ణాహుతి అమ్మవారి అలంకరణ దర్శనము కుంభ గో జ్వారాదర్పణ దర్శనం తదితర కార్యక్రమాలు జరిగాయి. వేలాది మంది భక్తులు అమ్మవారికి పొంగళ్ళు సమర్పించేందుకు పోటెత్తారు. గ్రామమంతా మామిడి తోరణాలతో అలంకరించారు. మూడు రోజులు గ్రామంలో ప్రతి వీధిలో హోమ కార్యక్రమాలు శ్రవణానందంగా వినేందుకుగాను డిజిటల్ మైక్ లను ఏర్పాటు చేశారు. దూరప్రాంతాలలో ఉన్న ఆడపడుచు బంధుమిత్రులు విచ్చేశారు. చెన్నా రాయుడు సేవ బక్కులు హాజరయ్యారు. భక్త బృందం మరియు దేవాలయ అభివృద్ధి కమిటీ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని భక్తితో పూజలు మరియు పొంగళ్ళు సమర్పించి మొక్కలు తీర్చుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ అందించారు.

# వినాయక చవితి నవరాత్రులకు సిద్ధమవుతున్న మోటార్ ఫీల్డ్ సంఘం



విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో సబ్ ట్రెజరీ ఫౌండ్రి సెంటర్ లో వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మోటార్, ఎలక్ట్రికల్, సిటీ కేబుల్, ఫౌండ్రి, బోర్ వెల్స్ తదితర వర్కర్లు వర్కర్ల సంఘాలు గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ ఏటా తమ పనులకు ఎలాంటి విఘ్నాలు లేకుండా సాగిపోవాలని కోరుకుంటూ ప్రతిష్టాత్మకంగా భారీ మండపశీ విగ్రహాలను సిద్ధం చేయడం ఆనవాయితీగా వస్తోంది. వారు ప్రధాన ఏర్పాట్లు మరియు ప్లానింగ్ ప్రత్యేక ఆకృతులలో విగ్రహాలు ఏర్పాటు చేయటం ఆనవాయితీగా వస్తుంది. అత్యంత ఆకర్షణగా ప్రతి సంవత్సరం కొత్త కొత్త నమూనాలతో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించటం వాడి ప్రత్యేకతగా చెప్పవచ్చు. విద్యుత్,భద్రత ఏర్పాట్లు ఉత్సవ మండపశీ వద్ద విద్యుత్ లైటింగ్, మైక్ సెట్లు మరియు సీసీ కెమెరాల ఏర్పాటుపై సంఘ సభ్యులు పథక రచన చేస్తున్నారు. ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు: తొమ్మిది రోజుల పాటు నిత్య పూజలు, అన్నదాన కార్యక్రమాలు మరియు స్థానిక కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు సంఘం నాయకులు మరియు సభ్యులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసి భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు సుదీర్ఘ చర్చ జరిపారు.

# రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

–సత్ప్రవర్తనతో మెలగాలి.. నేరాలకు దూరంగా ఉండాలి



హనుమాన్ జంక్షన్,ఆగష్టు 17 (వార్తాప్రభ) : వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్, వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యం సురేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్ల ప్రవర్తన, వారి ప్రస్తుత కార్యకలాపాలు, వ్యక్తిగత జీవన విధానంపై పోలీసులు ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ రౌడీషీటర్లు ఇకపై ఎలాంటి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గత నేర చరిత్రను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో బాధ్యతగా జీవిస్తూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. యువతను చెడు మార్గాల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రవర్తించడం, గొడవలు, బెదిరింపులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడటం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సత్యం సురేష్ హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఉపాధి లేదా వ్యాపారంపై దృష్టి సారించి గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలు, ప్రవర్తనపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని సీఐ రమేష్, ఎస్ఐ సత్యం సురేష్ స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. పోలీసుల సూచనలను పాటిస్తూ నేర రహిత జీవితాన్ని గడపాలని వారు సూచించారు.

# ఘనంగా ఏపీయుడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం





గన్నవరం,ఆగష్టు 17 (వార్తాప్రభ) : ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం గన్నవరం లో జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, నియోజకవర్గం అధ్యక్షులు కలపాల కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నవరం సిఐ శివప్రసాద్ హాజరై ఏపీడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించారు..అనంతరం సీనియర్ జర్నలిస్ట్ గౌరీ శంకర్ కొంతకాలంగా ఆరోగ్యంతో కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఉండగా అట్లూరి రాజశేఖర్, కోడూరు రామకృష్ణ, ధనియాల అప్పారావు, నల్లగంచు రామకృష్ణ లు రూ. 8వేల రూపాయల ఆర్థిక సాయాన్ని గన్నవరం సీఐ శివప్రసాద్ చేతుల మీదుగా అందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జిల్లా నాయకులు మున్నంగి నిరీక్షణ రావు, ధనియాల అప్పారావు, కోడూరి రామకృష్ణ, నల్లగంచు రామకృష్ణ, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, గోవిందరాజులు మాస్టారు, దాసరి చెంచు కృష్ణ, రామెళ్ల శివ రాంబాబు, లంకా కోటేశ్వరరావు, వల్లూరి శ్రావణ్, అబ్బూరి సునీల్, మానికొండ చైతన్య, ధరావతు హరికృష్ణ, రహీం, కొమరవల్లి ప్రసన్న, ఎం రంగారావు, ప్రసాదు, వడ్డీ సురేష్, మాతంగి కిషోర్, దరావత్ రాజ గోపాల్, గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పూర్తి కాగానే క్రికెటర్ శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం: అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ



అమరావతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) : భారత మహిళా క్రికెట్ జట్టులో అద్భుతమైన బౌలర్‌గా రాణిస్తున్న తెలుగు తేజం శ్రీ చరణికి త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఆమె డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో మెగా డీఎస్సీ, స్పోర్ట్స్ కోటాపై జరిగిన చర్చలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమని, వారికి టెస్టులు పెట్టాల్సిన అవసరం లేదని, వారి ప్రతిభే కొలమానమని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో క్రీడలను, క్రీడాకారులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నది మా ప్రభుత్వ నిర్ణయం. యువత క్రీడ లను ఒక ప్రొఫెషన్‌గా తీసుకోవాలి, రిటైర్ అయ్యాక వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ప్రధాని చెబుతున్నారు. కేంద్రం తీసుకొచ్చిన అద్భుతమైన క్రీడా పాలసీని స్వీకరించి, రాష్ట్రంలో మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నాం.

# ఆనంద నిలయంలో బోర్‌వెల్‌కు శ్రీకారం

● శంఖుస్థాపన దిశగా ఆనంద నిలయం అడుగులు





హనుమాన్ జంక్షన్,ఆగష్టు 17 (వార్తాప్రభ) : మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అనాథ వృద్ధాశ్రమం "ఆనంద నిలయం" లో వృద్ధుల నీటి అవసరాల కోసం బోర్‌వెల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే మొదటి దశలో రోడ్డు పనులు పూర్తికాగా, ప్రస్తుతం బోర్‌వెల్ పనులు చేపట్టినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ తెలిపారు. బోర్‌వెల్ పనులు పూర్తయిన అనంతరం అక్టోబర్ 22న ఉదయం 8.21 గంటలకు ఆనంద నిలయం శంఖుస్థాపన మహోత్సవం నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 172 సేవా కార్యక్రమాలు నిర్వహించిన మమతల పందిరి, అనాథలు, వృద్ధులకు అండగా నిలిచేలా ఆనంద నిలయాన్ని నిర్మిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, స్రవంతి టెస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ దంపతులు, గుండపనేని ఉమా వరప్రసాద్ మమతల పందిరి సేవలను అభినందించారు. ఆనంద నిలయం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మమతల పందిరి సభ్యులు, గ్రామస్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# బీసీఏ విద్యార్థికి మానవతా రూ.10 వేల ఆర్థిక సాయం



హనుమాన్ జంక్షన్,ఆగష్టు 17 (వార్తాప్రభ) : మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో బీసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జ్ఞానశ్రీకి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఏలూరు రోడ్డులోని మానవతా కార్యాలయంలో ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏపూరు వాస్తవ్యులు ఎండూరి రాజ్యలక్ష్మి కుమార్తె జ్ఞానశ్రీ విజయవాడలో బీసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మానవతా సంస్థ సహకారం అందించింది. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, అధ్యక్షురాలు ఇందిరాదేవి, కార్యదర్శి గణేష్‌బాబు, ట్రెజరర్ వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, కన్వీనర్ సత్యనారాయణ, డైరెక్టర్లు రామచంద్రరావు, రాజేశ్వరరావు, సుబ్బారావు, చలం, ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎమ్మార్వో అవార్డు గ్రహీతను సన్మానించిన టిడిపి పెద్దలు



విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) : స్థానిక మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఉత్తమ ఎమ్మార్వో గా ఆగస్టు 15వ తేదీ విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. టిడిపి నాయకులు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కేవీ నాగేశ్వరరావు పట్టు శాలువాతో సన్మానించి నేతి మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ లు ఉత్తమ ఎమ్మార్వో అవార్డు సాధించినందుకు విషెస్ తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థిని ప్రతిభ

● డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానాలు సాధించిన పి.లక్ష్మీ వేద సంహిత



కాకినాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026లో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని పి. లక్ష్మీ వేద సంహిత విశేష ప్రతిభ కనబరిచి రెండు విభాగాల్లో ద్వితీయ స్థానాలు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. తిరుపతి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 11 నుంచి 13 వరకు తిరుపతిలోని ఎస్.వి. యూనివర్సిటీ స్టేడియం (తారకరామ స్పోర్ట్స్ పెవిలియన్)లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కాకినాడ జిల్లా తరఫున లక్ష్మీ వేద సంహిత పాల్గొంది.డిస్కస్ త్రో (1 కిలో) విభాగంలో ద్వితీయ స్థానం సాధించడంతో పాటు,షాట్‌పుట్ (4 కిలోలు) విభాగంలో 9.57 మీటర్ల దూరం విసిరి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు విభాగాల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండు విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదిత్య విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకువచ్చిన పి. లక్ష్మీ వేద సమితను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, వైస్. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్స్, పి డి సత్యవతి, అధ్యాపకులు, క్రీడా విభాగ నిర్వాహకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా శ్రావణ్ కుమార్**



**జవహర్‌నగర్, ఆగస్టు 17:(వార్తా ప్రభ)** మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమం, అభివృద్ధియే ధ్యేయంగా ఈ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. న్యూ అంబేద్కర్ నగర్ అధ్యక్షులు: శ్రవణ్ కుమార్?గౌరవ అధ్యక్షులు: కూతడి సాయికుమార్ ప్రధాన కార్యదర్శి: శివరాత్రి భాస్కర్ఉపాధ్యక్షులు: మారయ్య, మంద స్వామి, మేడ రమ, శ్రీదేవి కోశాధికారి: టి. భాస్కర్ సంయుక్త కార్యదర్శులు: కాళిదాస్, నరసింహ సలహాదారులు: యాదగిరి రావు, రామకృష్ణ, శ్రీనివాస్ రావు, వెంకటేష్ఈసీ (ఎగ్జిక్యూటివ్) సభ్యులు: నాగరాజు, శంకర్, రేవతి, రాణి, మంజుల, లలిత, చిలుక నిర్మల, శంకర్ యాదవ్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కె శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ. కాలనీలోని మౌలిక వసతుల కల్పనకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీవాసులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హాస్టల్ భవనం పై నుంచి కింద పడి వ్యక్తి మృతి




**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (వార్తాప్రభ):**రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంజయ్యనగర్ కాలనీలో ఓ వ్యక్తి హాస్టల్ భవనం పైనుంచి కిందపడి మృతిచెందాడు.పోలీసుల వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన కల్లూరి సుబ్బారావు (38) కొంతకాలంగా అంజయ్యనగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు.సోమవారం ఉదయం 11 గంటల సమయంలో హాస్టల్ భవనం పైనుంచి కిందపడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు.హాస్టల్ యాజమాన్యం సమాచారంతో రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.హాస్టల్ యాజమాన్యాన్ని విచారించి వివరాలు సేకరించారు.ఘటనపై హత్యా? ఆత్మహత్యా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# బోనాల పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలి

**పిఏసి ఛైర్మన్ అరికపూడి గాంధీ పిలుపు**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (వార్తాప్రభ):**తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్ కాలనీలో నిర్వహించిన ఫలహారం బండి,తొట్టెల ఊరేగింపులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసిందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 92 దేవాలయాలకు రూ.30.71 లక్షలు మంజూరయ్యాయని గాంధీ తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం,తాగునీరు, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, భక్తులు,కాలనీవాసులు పాల్గొన్నారు.





కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ పరిధిలో గల రాజీవ్ గాంధీ నగర్ లో టీ స్టాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మరియు కో- ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారుక్, టీ స్టాల్ ఓనర్లు, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.
**జవహర్ నగర్, ఆగస్ట్ 17:(వార్తా ప్రభ)**

# పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజా సమస్యలు పరిష్కరించండి.

**-బి.జె.పి. అధ్యక్షులు కైతాపురం జితేందర్ వినతి**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (వార్తాప్రభ):**హఫీజ్‌పేట్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మియాపూర్ సర్కిల్--48 డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌ను కలిసి వివిధ ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ.. మదీనాగూడ గ్రామం ప్రధాన రహదారి పనులను వెంటనే చేపట్టాలని కోరారు.హుడా కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులతో పాటు హఫీజ్‌పేట్, సాయినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే రహదారి, హిందూ స్మశానవాటికకు వెళ్లే పెండింగ్ సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. హుడా కాలనీ రైతుబజార్‌ను త్వరగా స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.హఫీజ్‌పేట్ గ్రామంలోని ఖైదమ్మకుంట వద్ద ప్రతిరోజూ చెత్త సేకరణ చేపట్టాలని, చెరువులోకి వర్షపు నీరు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుమ్మరబస్తీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని కోరారు.సంబంధిత అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అజిత్‌కుమార్ సేనాపతి, హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మారెళ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ప్రసాద్ పాత్రో, నాయకులు మోహన్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, సాయి నాయక్, మల్లేష్, శ్రీకాంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో వైభవంగా నాగుల పంచమి వేడుకలు

**పంప్ హౌస్ ప్రాంగణంలో పుట్టలకు, నాగశిలలకు భక్తిశ్రద్ధలతో పాలు పోసిన భక్తులు**

**కిక్కిరిసిన ప్రాంగణం.. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు, పురుషులు**







**జగద్గిరిగుట్ట, ఆగస్టు 17, (వార్తాప్రభ) :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో సోమవారం నాగుల పంచమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ పవిత్రమైన రోజున ఉదయం నుంచే స్థానిక పుట్టలు, నాగదేవతల ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. జగద్గిరిగుట్ట పంప్ హౌస్ ప్రాంగణంలో వెలసిన పుట్ట మరియు నాగశిలల వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**ఆధ్యాత్మిక శోభతో పుట్టల వద్ద కోలాహలం**మహిళలతో పాటు పురుషులు, చిన్నారులు సైతం అత్యంత నియమనిష్ఠలతో పుట్టలకు పాలు పోసి, పసుపు, కుంకుమ, పువ్వులు, నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాలను, సర్ప భయాల నుండి కాపాడి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు.

**పండగ వాతావరణం** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని పంప్ హౌస్ ప్రాంగణంలో పండగ వాతావరణం సంతరించుకుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనాలకు తగిన ఏర్పాట్లు చేశారు. రోజంతా భక్తుల రాకపోకలతో జగద్గిరిగుట్ట ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో మార్మోగింది.

# బీఎల్‌ఏలు, సీనియర్ నాయకులకు ఘన సన్మానం

**జీడిమెట్ల సర్కిల్ శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ**

**ఓటర్ల నమోదు, పరిశీలన ప్రక్రియలో బీఎల్‌ఏల కృషి అభినందనీయం : నాయకుల ప్రశంస**







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17, (వార్తాప్రభ) :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సమవేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెట్ బషీరాబాద్, పద్మా నగర్, గణేష్ నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు (బూత్ స్థాయి ఏజెంట్లు), సీనియర్ నాయకులు మరియు డివిజన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, గడ్డం రాజేందర్ రెడ్డి, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేసిన బీఎల్‌ఏలు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులను నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమంలో బూత్ స్థాయిలో బీఎల్‌ఏలు, నాయకులు మరియు కార్యకర్తలు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఓటర్ల వివరాల పరిశీలన, అర్హులైన ఓటర్ల గుర్తింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇదే నిబద్ధత, సమన్వయం మరియు అంకితభావంతో పనిచేస్తూ, అర్హులైన నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ కె.ఎమ్. గౌరీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, బేకు శ్రీనివాస్, డీసీసీ కమిటీ సభ్యులు జాకీర్, లక్ష్మి చౌదరి, గౌరిగే బాలప్ప హాజరయ్యారు. వారితో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు సుజాత యాదవ్, సుజాత, పల్లవి, అశ్విని, రేవతి మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నో మ్యాపింగ్ ఓటర్లకు ఊరట...

**ఆధారాలు పరిశీలించి ఓట్ల పునరుద్ధరణకు చర్యలు : ఏఈఆర్ఓ దుద్దెల అమరేశ్వరి**





**చంద్రగిరి:ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద నో మ్యాపింగ్ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై విచారణ చేపట్టి, అవసరమైన ఆధారాలను పరిశీలిస్తున్నట్లు ఏఈఆర్ఓ (తహసిల్దార్) దుద్దెల అమరేశ్వరి తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి చంద్రగిరి మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో నో మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించిన నోటీసులపై విచారణ నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఈఆర్ఓ అమరేశ్వరి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ఆధారాల్లో కనీసం మూడు ఆధారాలను పరిశీలించి, అర్హత ఉన్న ఓటర్ల పేర్లను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాను చిన్నరామాపురంలోని 108 నుంచి 125 వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలోని నో మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీఓ దేవిక చంద్రగిరిలోని 143 నుంచి 164 వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో, డిప్యూటీ ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి మిట్టపాలెం, బుచ్చినాయుడుపల్లి, తొండవాడ, శానంభట్లతో పాటు చంద్రగిరిలోని 126 నుంచి 142 వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో 2026 జూన్ 15 నుంచి జూలై 24 వరకు అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని వివరాలను సేకరించి డిజిటలైజ్ చేసినట్లు అమరేశ్వరి తెలిపారు. ఈ ప్రక్రియలో ఇంటిపేరుకు బదులుగా ఇనిషియల్ నమోదు కావడం, ఇటీవల వివాహమైన మహిళల వివరాల్లో భర్త పేరు నమోదైనా తండ్రి పేరు ఉండటం వంటి కారణాలతో నో మ్యాపింగ్ జాబితాలో పేర్లు చేరి ఉండవచ్చని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలు ఉన్న ఓటర్లు ఆందోళన చెందకుండా, తమ వివరాలను నిరూపించే అవసరమైన ఆధారాలను సంబంధిత అధికారులను కలిసి అందజేయాలని ఏఈఆర్ఓ అమరేశ్వరి సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా ఆధారాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# గాయత్రి నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మార్గం సుగమం

**జీహెచ్‌ఎంసీ అనుమతులతో రంగంలోకి దిగిన అధికారులు, నాయకులు**

**ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తాత్కాలిక రహదారి ప్రతిపాదన**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 286 విభాగం (డివిజన్) పరిధిలోని గాయత్రి నగర్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ అధికారులు అనుమతి మంజూరు చేశారు. కాలనీవాసులకు, వాహనదారులకు సురక్షితమైన రహదారి సౌకర్యాన్ని కల్పించే లక్ష్యంతో ఈ పనులను చేపట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభమైతే ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులకు, స్థానికులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో ప్రక్కన ఉన్న ప్లాట్ గుండా తాత్కాలిక (టెంపరరీ) రహదారిని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌తో కలిసి స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో సదరు స్థలాన్ని పరిశీలించారు. తాత్కాలిక రహదారి ఏర్పాటు ద్వారా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తూనే, సీసీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. కాలనీ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి నిరంతరం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ విక్రయాలు, వాడకంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజావాణిలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేసిన కోల రవీందర్ ముదిరాజ్**

**స్పందించి, తక్షణమే సమావేశాలు ఏర్పాటు చేసి నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశం**






**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17, (వార్తాప్రభ) :** నగరంలో పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న నాణ్యత లేని ఒకేసారి వాడి పారేసే ప్లాస్టిక్ (సింగిల్ యూస్ ప్లాస్టిక్) మరియు ప్లాస్టిక్ ఇస్తరాకుల ఉత్పత్తి, విక్రయాలు, వాడకాన్ని తక్షణమే కట్టడి చేయాలని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ (ఐఏఎస్) ను కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడారు. నగర పరిధిలోని ఫంక్షన్ హాల్స్, రైతు బజార్లు, వారాంతపు సంతలు (అంగళ్లు), హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, దేవాలయాల ప్రాంగణాలు మరియు క్యాటరింగ్ సెంటర్లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ఇస్తరాకులు విచ్చలవిడిగా వాడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వేలాది రూపాయల అద్దెలు వసూలు చేస్తున్న ఫంక్షన్ హాల్ యజమానులు భోజనాలకు స్టీలు ప్లేట్లు ఏర్పాటు చేయకుండా, ప్లాస్టిక్ ఇస్తరాకుల్లో భోజనాలు వడ్డిస్తూ పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల జల వనరులు, మానవ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్లాస్టిక్ తిని గోవులు ప్రాణాలు కోల్పోతున్నాయని వివరించారు. వర్షాలు పడినప్పుడు డ్రైనేజీలలో ఈ ప్లాస్టిక్ నిండిపోయి నీరు పారక కాలనీలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. ఇటీవల హైడ్రా ఆధ్వర్యంలో డ్రైనేజీలు, నాలాలు శుభ్రం చేస్తుంటే టన్నుల కొద్దీ ప్లాస్టిక్ కవర్లు, సీసాలు (బాటిళ్లు), ఇస్తరాకులు బయటపడిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పర్యావరణ ప్రేమికుడి వినతిపై తక్షణమే స్పందించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరిధిలోని అన్ని సర్కిల్ కమిషనర్లు వెంటనే ఫంక్షన్ హాల్స్, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఆలయ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే చర్యలకు ఆదేశించిన జోనల్ కమిషనర్‌కు రవీందర్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.

# సంపాదకీయం

## మోడీ యంగ్ కేబినెట్... వారికి చెక్ పెడతారా ?

జెన్ జీ జ్వరంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు వేడెక్కిపోతున్నాయి. జెన్ జీ అని తలచుకుంటేనే ఉలికిపడే పరిస్థితి ఉంది. వారికి హద్దులు లేవు, అదుపు లేదు, ఒక్క సోషల్ మీడియా కాల్ ఇస్తే చాలు వేలు లక్షలుగా ఒక్కసారిగా గుమిగూడతారు, రోజుల తరబడి ఆందోళనలకు కూడా వారు ఎంత తయారుగా ఉన్నారో ఇటీవల ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ వేదిక రుజువు చేసింది. వారు ఎంత పవర్ ఫుల్ అన్నది కేంద్ర మంత్రి రాజీనామా కళ్ళకు కట్టింది. బలమైన ప్రభుత్వం ఏదైనా తమ డిమాండ్లు నెగ్గించుకునే సత్తా జెన్ జీలకు ఉందని చాటి చెప్పే ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. దాంతో ఇపుడు అధికార విపక్షాలే కాదు అన్ని పక్షాలు కూడా జెన్ జీ నామ స్మరణే చేస్తున్నాయి. ఇదిలా ఉంటే జాతీయ జెండా పండుగ వేళ ఎర్ర కోట నుంచి నరేంద్ర మోడీ చేసిన ప్రసంగంలో కూడా ఎక్కువగా యువ జపమే చేశారు. మరి యువత గురించి ఇన్ని రకాలుగా మాట్లాడుతున్న బీజేపీ తన కేబినెట్ లో ఎంత మంది యువతకు చోటిచ్చింది అన్నది ఇపుడు పెద్ద ప్రశ్నగా చర్చగా ముందుకు వస్తోంది. మోడీ కేబినెట్ లో మొత్తం 72 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో సీనియర్లు జూనియర్లు అందరూ కలిసి ఉన్నారు. మోడీ కేబినెట్ సగటు వయసు ఎంత అన్నది కూడా ఇపుడు తరచి చూస్తున్నారు. అయితే మోదీ 3.0 మంత్రివర్గంలో ప్రధానితో కలిపి మొత్తం 72 మంది మంత్రుల సగటు వయసు సుమారు 58 నుండి 60 సంవత్సరాల మధ్య ఉంది. అంటే ఒక విధంగా ఇది సీనియర్ల కేబినెట్ అనే అంటున్నారు. ఇక ఎక్కువ మంది సీనియర్లకు చోటి స్తూనే కొంత మంది యువ నాయకులకు తగిన ప్రాధాన్యం ఇస్తూ ఈ మంత్రివర్గాన్ని 2024లో కూర్పు చేశారు. ఇక మోడీ కేబినెట్‌లో కింజరాపు రామ్మోహన్ నాయుడు, రక్షా ఖడ్సే వంటి 30-40 ఏళ్ల వయసు గల యువ నాయకులు కొంత మంది ఉన్నారు. అదే విధంగా చూస్తే మధ్య వయస్కుల జాబితాలో సుమారు 66 శాతం మంది మంత్రులు అంటే 47 మంది ఉన్నారు. ఇక 51 నుండి 70 సంవత్సరాల వయసు కలిగిన వారిలో జీతన్ రామ్ మాంఝీ, రాజ్‌నాథ్ సింగ్ వంటి సీనియర్ నాయకులు కూడా ఈ కేబినెట్‌లో సేవలందిస్తున్నారు. మోడీ వయసు చూస్తే 76 ఏళ్ళుగా ఉంది. మరి యువతను ఆకట్టుకోవాలంటే వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలి కదా అన్న అభిప్రాయం ఇపుడు ముందుకు వస్తోంది. ఇక దేశంలోని యువత వ్యవస్థలలో మార్పులను కోరుకుంటోంది. అలాగే కొత్తదనాన్ని కూడా కోరుకుంటోంది. దాంతో వారి ఆలోచనలకు అనుగుణంగా మోడీ కేబినెట్ విస్తరణ జరిగినపుడు అవకాశాలు ఇస్తారా అన్నదే చర్చగా ఉంది. యంగ్ కేబినెట్ గా మోడీ జనం ముందుకు వస్తారా వస్తే ఎలా ఉండొచ్చు అన్నది మరో టాపిక్ గా చూడాల్సి ఉంది. సీనియర్ల అనుభవం అవసరమె కానీ అంతా వారే ఉంటే దేశంలో నూటికి అరవై శాతం ఉన్న యువతకు ఏ విధంగా సందేశం వెళ్తుంది, ఏ విధంగా వారితో కనెక్ట్ అవుతుంది అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఇక మోడీ కానీ ఎన్డీయే పెద్దలు కానీ యూత్ ని ఆకట్టుకోవాలని చూస్తున్న క్రమంలో వారికి మరింతగా అవకాశాలు కల్పించాల్సి ఉంటుంది. యువతతో కనెక్ట్ కావాలంటే యువతరమే ముందు ఉంటేనే కుదురుతుందని కూడా అంటున్నారు. ఇప్పటికే కేంద్రంలో పలువురు సీనియర్లని పార్టీ కోసం కేటాయించి కొత్త వారికి అవకాశాలు ఇవ్వాలని మోడీ ఆలోచిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇపుడు యంగ్ జనరేషన్ అసంతృపితో ఉన్న వేళ వారిలో ఆశలను పెంచే విధంగా మోడీ ప్రభుత్వం కూడా యువత కళను సంతరించుకునే అవకాశాలను కొట్టి పారేయలేమని అంటున్నారు. అదే జరిగితే మోడీ ప్రభుత్వంలో యువతకు ఈసారి పెద్ద ఎత్తున అవకాశాలు దక్కే వీలు ఉందని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉన్నది అన్నది.


## అప్రకటిత విద్యుత్ కోతల్ని నిరసిస్తూసీపీఎమ్ ఆధ్వర్యంలో ధర్నా



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** అప్రకటిత కరెంట్ కోతల్ని నిరసిస్తూ నున్న మండలంలోని పినైనవరంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పంచాయితీ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాల వల్ల సామాన్య ప్రజానీకంతో పాటు రైతులు సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధర్నాకు అధ్యక్షత వహించిన పార్టీ మండల కార్యదర్శి ఎం. ఆంజనేయులు, పి.ఎన్.ఎం. జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. అంబాపురం నుండి పాతపాడు వరకూ అనేక విద్యుత్ స్థంభాలు బాగా పాతబడిపోయి.. ఎప్పుడు కూలతాయో భయంగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని... కొత్త పోల్స్ వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు సట్టు శ్రీనివాసరావు, ఎం.అజయ్, సూరగాని బుజ్జి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ కనకదుర్గమ్మ గుడి ఈ ఓ

**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామ నారాయణ రెడ్డి ని సోమవారం ఉదయం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆలయం అభివృద్ధి పనులు



వివరించారు. దేవస్థానం స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, వేద పండితులు, అర్చకులు మంత్రికి శ్రీ అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదాలు అందజేసి ఆశీస్సులు అంది ంచారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సామాన్య భక్తునికి జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారి సత్వర దర్శనం అయ్యేలా చూడాలని, ప్రణాళికాబద్ధంగా దసరా ఏర్పాట్లు ఉండాలని మంత్రి ఆదేశించినట్లు ఈవో శీనా నాయక్ తెలిపారు.

# 24న ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి- బి సత్య బాబు పిలుపు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 49వ డివిజన్ లో నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి మాజీ కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ మరియు సిఐటియు కొండ ప్రాంత కమిటీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సామాజిక శంఖారావం పేరిట టైలర్ పేట 168 వ సచివాలయ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో పాల్గొన్న నేతలు టైలర్ పేట కొండ ప్రాంతంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలంటూ నగరపాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బోయి సత్య బాబు మాట్లాడుతూ 49వ డివిజన్ కొండ ప్రాంతంలో దెబ్బతిన్న మెట్ల మార్గం మురుగు కాలవలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే టైలర్ పేటలో కళ్యాణ మండపంలో ఫంక్షన్లు నిర్వహణకు అందుబాటులో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు రాయితీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. వీటితోపాటు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు, కొత్త పింఛన్లు,రేషన్ కార్డులు, మంజూరు వంటి ప్రజా సమస్యలపై ఈ24న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నట్లు సత్య బాబు పేర్కొన్నారు. కేవీపీఎస్ నగర సహాయ కార్యదర్శి జి బాల దుర్గారావు మాట్లాడుతూ 49వ డివిజన్ టైలర్ పేట కొండ ప్రాంతసంరక్షణ గోడలు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులను కలిసి స్థానికుల నుంచి సేకరించిన వినతి పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కొండ ప్రాంత అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కే సూరి బాబు, సిఐటియు నాయకులు నక్క గురుప్ప ,ఆటో వర్కర్స్ నాయకులు పి శ్రీను, జి శ్రీనివాస్, స్థానిక ఐద్వా మహిళలు జి లక్ష్మీమ్మ, లక్ష్మీ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# “జూనియర్ వైద్యుల సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి”

## ఐఎంఏ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ నాగళ్ళ కిషోర్





**గుంటూరు టౌన్ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్లో జూనియర్ వైద్యులు వారం రోజులుగా సమ్మెలో ఉన్నారని, ఫలితంగా ప్రభుత్వ బోధనా సుపత్రుల్లో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ వైద్యుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, సంయుక్త రాష్ట్ర పూర్వ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నాగళ్ళ కిషోర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం స్థానిక గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో సమ్మె చేస్తున్న జూనియర్ వైద్యుల రిలేనిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి ఐఎంఏ తరపున పూర్తి సంఘీభావం ప్రకటించి, ప్రసంగించారు. ప్రభుత్వం గతంలో జూనియర్ వైద్యులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవడం వలనే జూనియర్ వైద్యులు సమ్మెకు దిగాల్సి వచ్చింది అన్నారు. రాష్ట్రంలో వైద్యులకు రక్షణ లేకుండా పోతుందని ,పని గంటల నియమం లేదని జూనియర్ వైద్యులను సైతం ప్రభుత్వ వైద్యులు గుర్తించి స్టైఫెండ్ పెంచాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి సేవ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం, వైద్యాన్ని ప్రజలకు అత్యంత భారం చేసి ఆ నెపాన్ని వైద్యులపై మోపటంసమంజసం కాదన్నారు. జూనియర్ వైద్యులతో రాత్రనకా పగలనకా సమయపాలన లేకుండా నిర్విరామంగా గంటల తరబడి పని చేయించుకుంటూ వారికి సరైన వసతులు గాని, జీవనోపాధికి సముచిత స్టైఫండ్ ఇవ్వడం లేదన్నారు .ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో జూనియర్ వైద్యుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ వైద్యుల సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి సాయి కృష్ణ మాట్లాడుతూ ఎంతో కష్టపడి జీవితమంతా త్యాగం చేసి వైద్యరంగంలో ప్రవేశిస్తే... ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలను ఆశించిన మేర వైద్య సేవలు అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎంఏ రాష్ట్ర వర్గం కమిటీ సభ్యులు రాజేంద్ర మాట్లాడుతూ మన ఐక్యతే మన బలమన్నారు. వైద్యులందరూ సంఘటిత నిర్ణయంతో ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించగలమన్నారు. ఐఎంఏ గుంటూరు శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ వైద్యుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో జూనియర్ వైద్యులే కీలకమైన విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. అనంతరం ఐఎంఏ ప్రతినిధులు ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ జి. దుర్గాప్రసాద్ ను కలసి జూనియర్ వైద్య సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు .

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం నగర పర్యటనలో భాగంగా బందర్ రోడ్, బెంజ్ సర్కిల్, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, రోడ్లు, ఫుట్‌పాత్‌ల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఏర్పాటు చేసిన నాలుగు రంగుల చెత్తబుట్టలపై అందులో వేయాల్సిన వ్యర్థాల వివరాలను తెలియజేసే అవగాహన స్టిక్కర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఫుట్‌పాత్‌లపై ఉన్న మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు. పాదచారుల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై ఎలాంటి ఆక్రమణలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్‌చార్జ్ గోపాల నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం..

- సంతృప్తి స్థాయిలో జిల్లాను ముందంజలో నిలపాలి
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 176 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీకి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం అందించేందుకు అధికారులు కృషిచేయాలని.. ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, అర్జీదారులకు పరిష్కార వివరాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మొత్తం 176 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకు సంబంధించి 52, పురపాలక-పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 32, పోలీసు శాఖకు 24, పంచాయతీరాజ్‌కు 17 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వైద్య ఆరోగ్యం, స్వర్ణగ్రామం-స్వర్ణ వార్డుకు ఆరు చొప్పున అర్జీలు రాగా విద్యుత్, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు నాలుగు చొప్పున అర్జీలు వచ్చాయి. డీఆర్‌డీఏ, ఇంటర్మీడియెట్ విద్యకు మూడు చొప్పున, వ్యవసాయం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, జాతీయ రహదారుల విభాగాలకు రెండేసి చొప్పున అర్జీలు వచ్చాయి. ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్, ప్రజా రవాణా, ఎక్సైజ్, అగ్నిమాపక, మత్స్య, ఐసీడీఎస్, ఇరిగేషన్, కార్మిక, మార్కెటింగ్, మైన్స్ అండ్ జియాలజీ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ అర్జీలను క్షుణ్నంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని.. అర్జీల పరిష్కారానికి సంబంధించి నాణ్యత, సంతృప్తి స్థాయిలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.


## 24న ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి ... బి సత్య బాబు పిలుపు




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 49వ డివిజన్ లో నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి మాజీ కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ మరియు సిఐటియు కొండ ప్రాంత కమిటీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సామాజిక శంఖారావం పేరిట టైలర్ పేట 168 వ సచివాలయ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో పాల్గొన్న నేతలు టైలర్ పేట కొండ ప్రాంతంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలంటూ నగరపాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బోయి సత్య బాబు మాట్లాడుతూ 49వ డివిజన్ కొండ ప్రాంతంలో దెబ్బతిన్న మెట్ల మార్గం మురుగు కాలవలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే టైలర్ పేటలో కళ్యాణ మండపంలో ఫంక్షన్లు నిర్వహణకు అందుబాటులో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు రాయితీ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. వీటితోపాటు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు, కొత్త పింఛన్లు,రేషన్ కార్డులు, మంజూరు వంటి ప్రజా సమస్యలపై ఈ24న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నట్లు సత్య బాబు పేర్కొన్నారు. కేవీపీఎస్ నగర సహాయ కార్యదర్శి జి బాల దుర్గారావు మాట్లాడుతూ 49వ డివిజన్ టైలర్ పేట కొండ ప్రాంతసంరక్షణ గోడలు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులను కలిసి స్థానికుల నుంచి సేకరించిన వినతి పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కొండ ప్రాంత అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కే సూరి బాబు, సిఐటియు నాయకులు నక్క గురుప్ప ,ఆటో వర్కర్స్ నాయకులు పి శ్రీను, జి శ్రీనివాస్, స్థానిక ఐద్వా మహిళలు జి లక్ష్మీమ్మ, లక్ష్మీ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.


## కె.బి.ఎన్ కళాశాల విద్యార్థులకు బహుమతులు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17:(వార్త ప్రభ ప్రతినిధి)** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్ లో తమ విద్యార్థులు పలు బహుమతులు గెలుచుకుని, కళాశాలకు ఉత్తమ పేరు తీసుకువచ్చారని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున తమ కాలేజీ నుంచి 14 మంది విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని, వీరికి ప్రథమ బహుమతి లభించిందన్నారు. 'మై భారత్' కార్యక్రమంలో ఐదుగురు విద్యార్థులు పాల్గొన్నారని, వీరికి తృతీయ బహుమతి లభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ యువతరం చదువుతో పాటు సేవాకార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సేవ చేయటం వల్ల మాటలకు అందని సంతృప్తి లభిస్తుందన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్ రమేష్, ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, పి.గౌతమీదేవి, డి.పవన్ కుమార్, ఎం.శాంతిబాబులను కూడా అభినందించి, సత్కరించారు.

## నడికట్ల ఘనత ఆనంద్‌కు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అభినందనలు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** రోలర్ స్కేటింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని నడికట్ల ఘనత ఆనంద్‌ను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం తమ చాంబర్లో అభినందించారు. చిన్న వయసులోనే జోనల్, రీజినల్ స్థాయి పోటీల్లో పలు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో నడికట్ల ఘనత ఆనంద్ రావులపాలెంలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో రోడ్ రేస్‌లో బంగారు పతకం, రింక్-2 రేస్‌లో బంగారు పతకం సాధించారు. అనంతరం రీజినల్ స్థాయి పోటీల్లో రోడ్ రేస్‌లో వెండి పతకం, రింక్ విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్-11 బాలుర విభాగంలో నడికట్ల బ్లెస్సన్ ఆనంద్ జోనల్ స్థాయి పోటీల్లో రింక్-1 రేస్‌లో బంగారు పతకం, రోడ్ రేస్‌లో బంగారు పతకం సాధించారు. రీజినల్ స్థాయి పోటీల్లో రోడ్ రేస్‌లో వెండి పతకం సాధించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయవాడ నగరానికి, వీఎంసీకి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, తల్లిదండ్రులను కూడా కమిషనర్ అభినందించారు.

# బదిలీపై వెళ్లిన జిల్లా జడ్జి జి. గోపికి ఘన వీడ్కోలు

**మచిలీపట్నం ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా 18 నెలలపాటు సేవలందించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్‌గా బదిలీ అయిన జి. గోపిని మచిలీపట్నం న్యాయవాదులు, మధ్యవర్తులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కృష్ణా జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్‌లను విజయవంతంగా నిర్వహించి, న్యాయ సేవలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడంలో జి. గోపి విశేష కృషి చేశారని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. న్యాయవాదుల భవన నిర్మాణానికి హైకోర్టు దృష్టికి సమస్యను తీసుకెళ్లి, దాని కోసం సిఫార్సు చేయడం ద్వారా మచిలీపట్నం న్యాయవాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు.నీతి, నిజాయితీతో పదవికి వన్నె తెచ్చిన జి. గోపి సేవలు న్యాయ వ్యవస్థలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కృష్ణా జిల్లా మాజీ



ప్రభుత్వ న్యాయవాది అజ్మత్ న్నిసా బేగం అన్నారు. ఆయన సేవా కాలంలో న్యాయవాదులు, మధ్యవర్తులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ న్యాయ పరిపాలనను సమర్థంగా ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు.కృష్ణా జిల్లాకు చెందిన 99 మంది మధ్యవర్తుల తరఫున మచిలీపట్నం మధ్యవర్తులు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జి. గోపిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో మధ్యవర్తులు గరిమెళ్ల ప్రభాకరరావు, మాజీ సహాయ ప్రభుత్వ న్యాయవాది అడపా మురళి, మాజీ అదనపు ప్రభుత్వ న్యాయవాది గంజి నాగేంద్రం, న్యాయవాదులు కమ్మిలి విజయ్, నరేంద్ర, గోవర్ధని తదితరులు పాల్గొన్నారు.కాగా, కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన జి. గోపి సోమవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## గ్రామాలలో పచ్చదనాన్ని కాపాడాలి

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**

**మూలపాడు గ్రామంలో మొక్కల రక్షణకు ఓల్డ్ ఐరెన్ డీలర్స్ అసోసియేషన్ చేయూత**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామాలలో పచ్చదనాన్ని కాపాడాలని కోరారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో పచ్చ దనం పరిరక్షణలో భాగంగా మొక్కలను కాపాడేం దుకు ఆటోనగర్ ఓల్డ్ ఐరెన్ డీలర్స్ అసోసియేషన్ చేయూత అందించారు. గ్రామంలో ఉన్న మొక్కలకు రక్షణగా ట్రీ గార్డ్స్ ఏర్పాటు కు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా టీడీపీ నాయకులు, ఇబ్రహీంపట్నం మండలం క్లస్టర్ ఇంచార్జి గరికపాటి శివకు అందజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇచ్చిన స్ఫూర్తితో మూలపాడు గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు గ్రామస్తుల సహాయంతో తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. పచ్చదనం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రతి ఇంట్లో మొక్క నాటాలని కోరారు. గ్రామంలో పచ్చదనం పరిరక్షణకు ముందుకు వచ్చిన ఓల్డ్ ఐరన్ డీలర్స్ అసోసియేషన్ కు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గరికపాటి శివ

## ఘనంగా ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం





**పెనుగంచిప్రోలు – ఆగస్టు 17( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మ కర్తల మండలి ప్రమాణ స్వీకారం ఆలయ అధికారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ధర్మకర్తల మండలి సభ్యులందరూ శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీయుత డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి జివిడిఎన్ లీల కుమార్ వారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి ధర్మకర్తల మండల సభ్యులు అందరూ చంచు రమేష్ బాబు ని ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి లీలా కుమార్ ధర్మకర్తల మండలి వారి సహకారంతో దేవస్థానం అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ధర్మకర్తల మండలి సభ్యులు మరియు చైర్మన్ మాట్లాడుతూ నిజాయితీగా అధికారులు మరియు దేవస్థానం సిబ్బంది సహకారంతో శ్రీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేసినారు. ఆలయ అధికారులు సిబ్బంది ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులందరికీ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసిశ్రీ అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసారు...

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు.!

**● గడువు దాటిన ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకూడదు.! ● ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్.**

**మచిలీపట్నం ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు. అర్జీలను కేవలం ఎండార్స్‌మెంట్ జారీ చేసి మూసివేయకుండా, సమస్య పరిష్కారమైందా లేదా అన్నది క్షేత్రస్థాయిలో నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు.సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక--మీకోసం' కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. డీఆర్వో కే. శ్రీధర్‌రెడ్డి, కేఆర్ఆర్సీ ఎస్‌డీసీ పి. నీలకంఠేశ్వరరెడ్డి, దిశ పోలీస్‌స్టేషన్ సీఐ వి. వెంకటేశ్వరరావుతో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులతో ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతున్నప్పటికీ, వివిధ శాఖల పరిధిలో ఇంకా పెండింగ్‌లో ఉన్న అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, సర్వే సెటిల్‌మెంట్స్, వాటర్ వర్క్స్, రిజిస్ట్రేషన్--స్టాంప్స్, పౌరసరఫరాలు, రోడ్లు--భవనాలు, గృహ నిర్మాణం, ఇంజనీరింగ్, వ్యవసాయం, వైద్య తదితర శాఖల్లో పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆగస్టు చివరి వారంలో కలెక్టర్ల సదస్సు జరగనున్న నేపథ్యంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. గడువు దాటిన అర్జీలపై ప్రతిరోజూ ఉదయం సమీక్ష నిర్వహించి, నిర్ణీత సేవా గడువు దాటిన ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారుల పరిధిలోనే పరిష్కరించగలిగే సాధారణ అర్జీలు సైతం పెండింగ్‌లో ఉండటం సరికాదన్నారు.ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కేవలం మూసివేయడం కాకుండా సంబంధిత అధికారులు పిటిషనర్లతో నేరుగా మాట్లాడాలని సూచించారు. సమస్య పరిష్కారం సాధ్యమైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, సాధ్యం కాని పక్షంలో అందుకు గల కారణాలను స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. సమస్య పరిష్కారం కాకపోయినా, సంబంధిత వివరాలను అర్జీదారులకు తెలియజేసి వారి అభిప్రాయాన్ని నమోదు చేసిన అనంతరం నిబంధనల ప్రకారం అర్జీని ముగించాలని సూచించారు.పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి సంబంధించిన విచారణ నివేదికలు, తీసుకున్న చర్యల నివేదికలు, పరిశీలనకు ముందు--తర్వాత తీసిన ఫొటోలు తదితర ఆధారాలను సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రజలకు వాస్తవంగా ప్రయోజనం చేకూరిందా లేదా అన్నది నిర్ధారించుకున్న తర్వాతే అర్జీ పరిష్కారమైనట్లు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**మంచినీటి చెరువు పరిరక్షణకు వినతి:**కోడూరు మండలం జరుగువానిపాలెం గ్రామంలోని రక్షిత మంచినీటి చెరువును పూడిక తీయించి, చుట్టూ కంచె ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని వడపోత పడకలను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరారు. ఇతర గ్రామాల పశువులు చెరువులోకి ప్రవేశించి నీటిని కలుషితం చేస్తున్నాయని తెలిపారు. మంచినీటి ట్యాంకుకు సంబంధించిన విరిగిన



ఇనుప మెట్లను మరమ్మతు చేసి, ట్యాంకును శుభ్రం చేయాలని కోరారు. సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని డి. పవన్‌కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు.

**జనావాసాల మధ్య డెయిరీ ఫామ్‌పై అభ్యంతరం** తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రామంలో జనావాసాల మధ్య డెయిరీ ఫామ్ ఏర్పాటు చేస్తున్నారని, దానిని వెంటనే నిలిపివేయాలని గ్రామస్థులు కోరారు. డెయిరీ ఫామ్ వల్ల మురుగువాసన, వ్యర్థాలతో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. సంబంధిత గ్రామపంచాయతీ, రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, ఏపీఆర్‌డీఏ అనుమతులు లేకుండానే ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డెయిరీ ఫామ్ ఏర్పాటును నిలిపివేయాలని అర్జీదారు గొట్టిపాటి వాణి తదితరులు కోరారు.

**60 ఎకరాలకు సాగునీటి కోసం తూము ఏర్పాటు చేయాలి** బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామ రైతులు సాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. బంటుమిల్లి ప్రధాన కాలువ నుంచి ఓల్డ్ అర్ధమూరు పంట కాలువకు తూము ఏర్పాటు చేయకపోవడంతో సుమారు 60 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని తెలిపారు. త్వరలో నిర్మించనున్న వంతెన కారణంగా బ్రాంచి కాలువ తూము పూడుకుపోయే పరిస్థితి ఉందన్నారు. తూము ఏర్పాటుకు బంటుమిల్లి డీసీ ఆధ్వర్యంలో తీర్మానం ఆమోదమైనప్పటికీ, కొంతమంది అడ్డంకులు సృష్టిస్తూ అసత్య ఫిర్యాదులు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. రెవెన్యూ, సాగునీటి శాఖల అధికారులతో విచారణ జరిపి తూము నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని దూళిపాళ్ల వనశ్యామ్ తదితర రైతులు కోరారు.కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ లోకేశ్వరరావు, ఎల్‌డీఎం రవీంద్రారెడ్డి, మత్స్యశాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసీడీఎస్ పీడీ ఐ. విమల, వ్యవసాయశాఖ జేడీ జ్యోతిరమణి, డీపీఓ ఎం. ధనలక్ష్మి, డీఎంహెచ్ఓ డాక్టర్ పి.ఎల్. దయాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, సర్వే ఏడీ లక్ష్మణరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్‌బాబు, డ్వామా పీడీ ఎన్. శివప్రసాద్ యాదవ్, మార్కెటింగ్ ఏడీ నిత్యానంద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సేవ్ హాస్పటల్ వైద్యుల అరుదైన శస్త్రచికిత్స.

**60 ఏళ్ల వ్యక్తికి మూడు గంటలపాటు కష్టపడిన డాక్టర్ల బృందం**

**ఆధునిక వైద్య సాంకేతికతతో కర్ణభేరి, చెవి ఎముకలు నిర్మాణం పునరుద్ధరణ.**



**మచిలీపట్నం ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్లుతిరుగుతున్నాయని వైద్యులను సంప్రదించిన 60 ఏళ్ల వ్యక్తిలో అరుదైన, తీవ్రమైన చెవి వ్యాధిని గుర్తించి సేవ్ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సుమారు మూడు గంటలపాటు నిర్వహించిన ఈ శస్త్రచికిత్స విజయవంతం కావడంతో రోగి ఆరోగ్యం మెరుగుపడిందని వైద్యులు తెలిపారు.నగరానికి చెందిన 60 ఏళ్ల వ్యక్తి కొంతకాలంగా చెవిలో ఎముకలు ఇన్ఫెక్షన్ పాటు తరచూ కళ్లు తిరుగుతున్నట్లు గుర్తించి సేవ్ ఆసుపత్రిలోని చెవి, ముక్కు, గొంతు వైద్యులు వేము సందీప్ ను సంప్రదించారు. వైద్యులు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయగా, చెవిలో తీవ్రమైన సమస్య ఉన్నట్లు గుర్తించారు. దీనిని మెడికల్ టెర్నాలజీలో కొలెస్ట్రీటోమ గా పిలుస్తారు. ముఖ నాడికి సంబంధించిన సమస్య, చెవిలోని చిన్న ఎముకల దెబ్బతినడం, సమతుల్యతకు



సంబంధించిన అర్ధవృత్తాకార నాళంలో సమస్య తదితర ఇబ్బందులు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధితో క్రమంగా బ్రెయిన్ దెబ్బతింటుందని ముఖానికి పక్షవాతం వచ్చే సూచనలు ఉన్నాయని డాక్టర్లు తెలిపారు.వైద్యుల సూచన మేరకు రోగి సేవ్ ఆసుపత్రిలో చేరగా, ఈఎన్‌టీ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ వేము సందీప్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ప్రత్యేక శస్త్రచికిత్సను చేపట్టింది. చెవిలోని దెబ్బతిన్న నిర్మాణాలను పునరుద్ధరించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో పునర్నిర్మాణ ప్రక్రియను నిర్వహించారు. చెవి నిర్మాణ పునరుద్ధరణ, చెవి మార్గ పునర్నిర్మాణం వంటి చికిత్సలను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో సేవ్ ఆసుపత్రి ప్రధాన వైద్యుడు డాక్టర్ మాట్లాడుతూ.. రోగి తొలుత కళ్లుతిరుగుతున్నాయని మాత్రమే చెప్పడంతో సాధారణ సమస్యగా భావించకుండా సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. పరీక్షల అనంతరం చెవిలో తీవ్రమైన సమస్య ఉన్నట్లు గుర్తించి అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందన్నారు.ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను సుమారు మూడు గంటల్లో విజయవంతంగా పూర్తి చేయగలిగామని చెప్పారు. సకాలంలో చికిత్స అందించకపోతే వినికిడి మరింత దెబ్బతినడంతో చెవిలో దీర్ఘకాలిక సమస్యలు, సమతుల్యతకు సంబంధించిన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండేదని వివరించారు.అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సేవ్ ఆసుపత్రి వైద్య బృందం అరుదైన ఘనత సాధించారు అని డాక్టర్ సందీప్ తెలిపారు. రోగి ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు.

## రేపటి భరత పౌరులు


ఇల్లంతా కళకళ
తారల్లా మిలమిల
చిన్నారులు ఉంటే
సెలయేరుల గలగల
పసి పిల్లలు గృహంలో
ఉంటేనే అందము
అభివృద్ధి పథంలో
ఉంటుందోయ్! సదనము
జాబిలమ్మ సొగసులు
వనంలోని పూవులు
చిన్నారుల పలుకులు
జాలువారు తేనెలు
పెంచాలి భక్తితో
నడపాలి యుక్తితో
కాబోయే నేతలు




ఈనాటి చిన్నారులు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## వరుణుడి కరుణ కోసం గ్రామస్థుల పూజలు





**ఇబ్రహీంపట్నం ఆగస్టు 17(వార్తా ప్రభ ప్రతినిధి):** వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని ఇబ్రహీంపట్నానికి చెందిన పలువురు రైతులు, గ్రామస్తులు ఆదివారం గంగానమ్మ, సత్తెమ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలో వర్షాలు వెనకడుగు వేయడంతో గ్రామ దేవతలకు పూజలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారాన్ని వీరు కొనసాగించారు. ఈ నేపథ్యంలో తూర్పు ఇబ్రహీంపట్నంలోని గంగా నమ్మ ఆలయానికి భారీ ర్యాలీగా చేరుకున్నారు. అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. అక్కడి నుంచి ఖిల్లా రోడ్డులో సుమారు ఐదు కిలోమీటర్లు దూరం లో ఉన్న సత్తెమ్మ అమ్మవారి ఆలయానికి డీజే బాక్సు, మేళతాళాలతో ర్యాలీగా చేరుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. తెదేపా నాయకులు రావి ఫణి, సైదులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## చుంచులూరులో ఘనంగా బస్సు షెల్టర్ ప్రారంభోత్సవం




**మద్రిపాడు ఆగస్టు 17 (వార్తాప్రభ)** చుంచులూరు గ్రామంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా పునర్నిర్మించిన బస్సు షెల్టర్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది.చింతంరెడ్డి సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దాదాపు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన బస్సు షెల్టర్ కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది.దీంతో ప్రయాణికులు ముఖ్యంగా వృద్ధులు మహిళలు విద్యార్థులు బస్సుల కోసం వేచి ఉండే సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఈ సమస్యను గుర్తించిన చింతంరెడ్డి సిద్ధారెడ్డి చింతంరెడ్డి సురేష్ కుమార్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి పాత బస్సు షెల్టర్‌ను పునర్నిర్మించారు. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా ఆధునిక సౌకర్యాలతో నూతన రూపంలో బస్సు షెల్టర్‌ను నిర్మించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో ఎంతో వేడుకగా జరిగింది.చింతంరెడ్డి కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందిస్తూ ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.షుమారు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్సు షెల్టర్‌ను అదే కుటుంబం తిరిగి పునర్నిర్మించడం పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతం రెడ్డి సిద్ధారెడ్డి చింతం రెడ్డి సురేష్ కుమార్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏఐటీయూసీ ధర్నా జయప్రదం చేయండి

**మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బుద్దే రాజా పిలుపు**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** కార్మిక చట్టాలలో మార్పులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఏఐటియుసి జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 18వ తేదీ అనగా మంగళవారం ఉదయం (నేడు ) అలంకార్ ధర్నా చౌక్ లో జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం హిందూ హైస్కూల్ వద్దగల సర్కిల్ వన్ సిల్క్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు పరచాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మిక చట్టాలలో తెచ్చిన మార్పులను రద్దు చేయాలని పలు డిమాండ్ల సాధన కోసం జరిగే ఏఐటీయూసీ పోరాటం వాటిని సాధించేంతవరకు కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తే వెంటనే వాటిని ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక ద్రోహానికి పాల్పడిందని అన్నారు. కార్మిక హక్కులను కాల రాస్తే ఏ ప్రభుత్వానికి కూడా భవిష్యత్తు ఉండాలని అన్నారు.

## నాగారం డివిజన్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం.

**ముఖ్యఅతిథిగా హాజరైన తోటకూర వజ్రేష్ యాదవ్.**



**కీసర, నాగారం, ఆగస్టు 17(వార్తా ప్రభ):**నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్, మరియు మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని వజ్రేష్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ తో పాటు డివిజన్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 17 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే , ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , బీజేపీ మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ తో కలిసి భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు ఎల్ ఓ సీ ను అందజేశారు...49 వ డివిజన్, ఫైజర్ పేటకు చెందిన బీ రమాదేవి (45)తీవ్రమైన కడుపు నొప్పి, గర్భాశయ సంబంధిత సమస్యతో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల77 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కూటమి నేతలు బుదాల నంద కుమారి, అహ్మద్ అలీ , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు

## పోచమ్మ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న వేణుగోపాల్ రెడ్డి



**కూకట్ పల్లి,ఆగష్టు 16(వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ దినబందు కాలనీలోని పోచమ్మ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న న్యూఎరా హై స్కూల్ విద్యాసంస్థల అధినేత వేణుగోపాల్ రెడ్డి.ఆదివారం దినబంధు కాలనీలో బోనాల పండుగ సందర్భంగా దత్తులూరి అశోక్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న వేణుగోపాల్ రెడ్డి, అనంతరం వేణుగోపాల్ రెడ్డికి శాలువతో సన్మానం చేసి తీర్థ ప్రసాదలు అందజేసిన దత్తులూరి అశోక్.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృప కటక్షాలతో వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దత్తులూరి అశోక్,రవీంద్ర చారి,సురేష్, మల్లేష్,యువకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లరిమూకల ఆగడాలను అరికట్టాలి.

**-బి.జె.పి.నాయకులు కాంతారావు**



**కూకట్ పల్లి,ఆగష్టు 17(వార్తాప్రభ):**కెపిహెచ్ బి కాలనీ ధనలక్ష్మీ సెంటర్ వద్ద గత రెండు రోజుల క్రితం అల్లరి మూకల బారిన పడి గాయాలపాలైన బాధితులను కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి ఇన్ ఛార్జ్, నిజామాబాద్ జిల్లా బిజెపి ఇన్ ఛార్జ్ మాధవరం కాంతారావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపిహెచ్ బి కాలనీలో అల్లరి మూల దాడులు ఎక్కువ అవుతున్నాయని, మద్యం గంజాయి మత్తులో యువకులు అర్ధరాత్రి దాటితే దారిన పోయే వ్యక్తులపై దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెపిహెచ్ బి కాలనీలో గంజాయి విచ్చల విడిగా అమ్ముడవుతున్న పట్టించుకునే అధికారులే కనిపించడం లేదని ఆరోపించారు. కెపిహెచ్ బి కాలనీ ధనలక్ష్మీ సెంటర్ వద్ద ఇద్దరు యువకులపై దాడులకు పాల్పడిన యువకులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అర్బన్ ఐటి సెల్ కన్వీనర్ నర్వ పవన్ కుమార్,కూకట్ పల్లి నియోజకవర్గం ఓబీసీ మోర్చా కన్వీనర్ వినోద్ గౌడ్,?బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కృత్తివెన్ను ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 132/33కేవీ మచిలీపట్నం నుండి సరఫరా అయ్యే 33కేవీ కృతి వెన్ను ఫీడర్ పి ఎ మ్ ఐ వలన సరఫరా మంగళవారం విద్యుత్ ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపి వేయబడుతుంది. దీనీ వలన కృతివెన్ను సబ్ స్టేషన్ మీద ఉన్న అన్ని ఫీడర్లు మరియు లక్ష్మీపురం సబ్ స్టేషన్ మీద 11కేవీ చందాల,11కేవీ యూ జి తిప్ప మరియు 11కేవీ నిడమర్రు ఫీడర్ సరఫరా నిలిపివేయ బడుననీ,కావున వినియోగదారులు గమనించి సహకరించగలరని జి గోవిందరావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు

## విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

**మైలవరం సెక్షన్ పరిధిలో విద్యుత్ విజిలెన్స్ విస్తృత తనిఖీలు**
**399 సర్వీసులకు అదనపులోడ్ క్రింద రూ.11,54,400 లక్షలు జరిమానా**



**మైలవరం ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చౌర్యం చట్టరీత్యా నేరం అని, విద్యుత్ చౌర్యానికి పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమారి, విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రవిచంద్ర హెచ్చరించారు.ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం సెక్షన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుత్ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా విద్యుత్ అధికారులు,84మంది సిబ్బంది 42 బృందాలుగా ఏర్పడి గృహ, వాణిజ్య సర్వీస్ లను తనిఖీ చేశారు.సర్వీసులకు సంబంధించిన వినియోగదా రులు లోడ్ ఎక్కు వగా వినియోగిస్తున్నట్లు గుర్తించారు.ఓవర్ లోడ్ పేరుతో వినియోగదారు ల నుంచి అపరాధ రుసుము కింద రూ.11.54లక్షలు వసూలు చేశారు.ఈ సందర్భంగా విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమారి, విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రవిచంద్ర మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు.విద్యుత్ చౌర్యం లేదా అనధికారిక విద్యుత్ వినియోగం గురించి సమాచారం ఉంటే 8331014951, 8331020537 నంబర్లకు తెలియజేయాలని సూచించారు.సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతా మని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంజమూరి సుధాకర్, డీపీఈ ఏఈ శ్రీనివాసరావు, మైలవరం సెక్షన్ ఆఫీసర్ గార్లపాటి రమేష్‌బాబు, ఇతర డీఈలు, ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి

**వాహనదారులు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చు: ఎంవీఐ రాములు**



**సంగం ఆగష్టు 17(వార్తాప్రభ ప్రతినిధి)** రహదారులపై ప్రయాణించే సమయంలో వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు సూచించారు. జాతీయ రహదారులపై పెరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లు, ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం, మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని సూచించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే అధికశాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో సుదూర ప్రయాణాలు చేసేవారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. రహదారిపైకి అకస్మాత్తుగా వచ్చే ఆవులు, గేదెలు, అడవి పందులు వంటి మూగజీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని రాములు సూచించారు. లారీలు, భారీ వాహనాల డ్రైవర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ద్విచక్ర వాహనదారులు ఓవర్‌టేక్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భారీ వాహనాలు నిర్దేశిత లేన్, రోడ్డు మార్జిన్‌లోనే ప్రయాణించాలని సూచించారు.

**ఆటోల్లో అధిక ప్రయాణికులు వద్దు** ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులు, కూలీలను ఎక్కించుకోకూడదని ఎంవీఐ స్పష్టం చేశారు. డ్రైవర్ సీటు పక్కన, వెనుక లగేజ్ బాక్సులపై ప్రయాణికులను కూర్చోబెట్టడం ప్రమాదకరమన్నారు. 12--13 మంది కూలీలు ఉన్నప్పుడు ఒకే ఆటోలో కాకుండా రెండు ఆటోలను వినియోగించాలని ఆటో యజమానులు, మేస్త్రీలకు సూచించారు. ట్రాక్టర్ల వెనుక డోర్లు తెరిచి ఉంచి పొగాకు చెక్కలను తరలించడం, శుభకార్యాలు, తీర్థయాత్రలకు వెళ్లే సమయంలో ట్రాక్టర్లపై కాళ్లు కిందకు వేలాడదీసుకుని ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. రాత్రివేళ రహదారులపై ప్రయాణించే ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అమర్చుకోవాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్, రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రయాణిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎం.రాములు పేర్కొన్నారు.

# చెవుటూరు ఉన్నత పాఠశాలలో బాలికల భద్రత పై అవగాహన

**వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేత**





**జి.కొండూరు: ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని చెవుటూరు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాలికల భద్రత,సోషల్ మీడియా వల్ల కలిగే దుష్పరిణామాలపై జి.కొండూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ కుమార్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించా రు.మైలవరం ఇన్‌ఛార్జి ఏసీపీ పి.రామచంద్ర రావు నేతృత్వంలో, మైలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ బాబు కొత్తూరు పర్యవేక్షణలో జరిగిన అవగాహన సదస్సులో ఎస్.ఐ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.అపరిచిత లింకులు క్లిక్ చేయడం, వ్యక్తిగత సమాచారం, ఓటిపి, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవడం వంటి చర్యల వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు.ఆన్‌లైన్ మోసాలపై అనుమానం వస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.పోక్సో చట్టం (గూజూగూచాషి 2012) గురించి వివరిస్తూ, బాలికలపై జరిగే ఎలాంటి వేధింపులనైనా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని,నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.మంచి స్పర్శ – చెడు స్పర్శ గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులకు సురక్షిత మరియు బాధ్యతాయు తమైన సోషల్ మీడియా వినియోగం, విజయ వంతమైన కెరీర్ నిర్మాణం అనే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.పోటీలలో విజేతలకు ఎస్ ఐ సతీష్ కుమార్ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ ఆర్. గిరిజామణి , పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరువు మండలాలో గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలి

**కృష్ణ డెల్టాలో పనులు లేక అల్లాడుతున్న వ్యవసాయ కార్మికులు, పేదలు**
**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్.**



**ఏలూరు, ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లావ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నాడు జిల్లా డ్వామా పీడీ కార్యాలయం లో జిల్లా డ్వామా పిడి వెంకట సుబ్బారావు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కృష్ణ డెల్టాలో ఐదు మండలాలు ఏలూరు, పెదపాడు, దెందులూరు, భీమడోలు,పెదవేగి మండలాలకు వ్యవసాయం లేక, ఉపాధి పనులు లేక పేదలు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల కోసం దూరప్రాంతాలకు వలసలు పోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పనులు లేకపోవడం వలన పేదలకు ఉపాధి దొరక్క దూర ప్రాంతాలకు వలసలు పోవడం పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వలసల నివారణ కోసం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం నేడు నిర్వీర్యంగా మారే ప్రమాదం ఏర్పడిందన్నారు. జిల్లాలో ఉపాధి పనులు లేకపోవడం వలన దళితులు, పేదలు, గిరిజనుల కుటుంబాలు అర్ధాకులతో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పనులు లేక పనుల కోసం కూలీలు, ఉపాధి పేదలు, ఎదురుచూస్తున్నారని తెలిపారు. కైకలూరు నియోజకవర్గం నాలుగు మండలాల్లోనూ చేపలు, రొయ్యిలు చెరువులు విచ్చలవిడిగా పెరగడంతో పనులు లేక,వరి వ్యవసాయం లేక,ఉపాధి కోసం పేదలు ఎదురుచూపులు చూస్తున్నారని తెలిపారు. వేలాది కుటుంబాలు అర్ధాకాలితో బ్రతకాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ సంవత్సరంలో ఉపాధి చట్టం మార్పుల వలన ఉపాధి పనులు నామాత్రంగా జరిగాయని తెలిపారు. డెల్టా ప్రాంతంలో ఉపాధి పనులు 125 రోజులు కల్పించాల్సి ఉండగా సరాసరి అత్యధిక గ్రామాల్లో 15 నుండి 30 రోజుల మధ్య జరిగాయని తెలిపారు. కొల్లేరు ప్రాంత వాసులకు అదనంగా పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. పేదల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కృష్ణా డెల్టా లోను కైకలూరు నియోజకవర్గం నాలుగు మండలాలు కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి లలో ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. మహంకాళిరావు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనపై కృష్ణా జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు నోటీసులు.

**సెప్టెంబర్ 15న విచారణకు హాజరు కావాలని ఆదేశం.**

**మోపిదేవి: అవనిగడ్డ: ఆగష్టు 17(వార్తాప్రభ ప్రతినిధి)**కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా, కావాలని ఉల్లంఘించారంటూ దాఖలైన ధిక్కరణ పిటీషన్లో కృష్ణా జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డీకే బాలాజీకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.కృష్ణా జిల్లా మోపిదేవి మండలం శివరాంపురం గ్రామానికి చెందిన బాల దుర్గారామ ప్రసాద్ దాఖలు చేసిన కంటెంప్ట్ పిటీషన్ నంబర్ 2423/2026పై జూలై 15న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణ రంజన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసును కోర్టు ధిక్కార చట్టం--1971లోని 10 నుంచి 12 సెక్షన్ల కింద దాఖలు చేసినట్లు నోటీసులో పేర్కొన్నారు.ఏప్రిల్ 2026 న డబ్ల్యూపీ(పీఐఎల్) నంబర్ 76/2026లోమోపిదేవి గ్రామ పంచాయతీ పరిధిలో ని సర్వే నం 633లో ఉన్న ఆక్రమణల తొలగింపు కు సంబంధించి న్యాయస్థానం ఉత్తర్వులు జారీ కాబడిన విషయంలో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ప్రతివాదులు ఉద్దేశపూర్వకంగా, కావాలనే అమలు చేయలేదని పిటిషనర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేసును పరిశీలించిన హైకోర్టు.. పిటిషన్‌తో పాటు దాఖలైన అఫిడవిట్, న్యాయవాది వాదనలు పరిగణనలోకి తీసుకుని, కేసును విచారణకు ఎందుకు స్వీకరించకూడదో అనే విషయమై వివరణ ఇవ్వాలని ప్రతివాదులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సెప్టెంబర్ 15, 2026న వ్యక్తిగతంగా లేదా తన తరఫున న్యాయవాది గాని హైకోర్టు ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. నిర్ణీత తేదీన హాజరు కాకపోతే కేసును ఏకపక్షంగా విచారించి నిర్ణయం తీసుకుంటామని నోటీసులో స్పష్టం చేసింది.కేసు తదుపరి విచారణ సెప్టెంబర్ 15న జరగనున్నట్లు ఉత్తర్వుల లో పేర్కొనబడింది

## మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు.



**మోపిదేవి: అవనిగడ్డ: ఆగష్టు 17(వార్తాప్రభ ప్రతినిధి)** మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని నలుగురు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు లు సోమవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చారు.దేవస్థానానికి వచ్చిన శాసనసభ్యులకు డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో గల నాగపుట్టలో ఎమ్మెల్యేలు పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం వారు శ్రీ స్వామివారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంఎల్ఎలు భూమా అఖిలప్రియ, సుధీర్ రెడ్డి, బండారు శ్రావణి, ఆదిరెడ్డి వాసు లను దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, శ్రీ స్వామివారి చిత్రపటాలను అందజేశారు. ఆలయ పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి.

**- బిఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ**




**శేరిలింగంపల్లి,ఆగష్టు 17 (వార్తాప్రభ):**కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారావు దిశానిర్దేశంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆధ్వర్యంలో చందానగర్, హఫీజ్‌పేట్ డివిజన్ల పరిధిలోని పార్టీ నాయకులు పీజేఆర్




స్టేడియం నుంచి ఎన్‌హెచ్-65 వరకు ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ర్యాలీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. “కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ కొనసాగాలి.. పేదింటి ఆడబిడ్డ గెలవాలి” అంటూ నినదించారు.పథకాలను వెంటనే కొనసాగించకపోతే ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 350 మందికి అన్నదాన కార్యక్రమం



**విజయవాడ,ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సెంట్రల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు ఆశీస్సులతో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు 350 మందికి అన్నదాన కార్యక్రమం జరిగినది. సేవ చేయడంలో ముందుండే మన డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ మెంబర్స్ ప్రైవేట్ హాస్పిటల్లో చూపించుకోలేక గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి చూపించుకునే గర్భిణీ స్త్రీలకి,బాలింతలకి,చిన్నపిల్లలకి, పేషెంట్లను తీసుకొని వచ్చే వాళ్లకి, డబ్బులు ఉన్నా సమయానికి భోజనం చేయలేరనీ, అటువంటి ఆకలితో ఉన్నవారికి డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ స్వయంగా భోజనం వండి వాళ్లకు సంతోషంతో వడ్డించడం జరిగిందనీ నిర్వాహకులు తెలిపారు.తను అడగగానే ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఈ కార్యక్రమంలో పాల్గొన్న డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు సంసాని విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అవుటుపల్లి

## ఘనంగా కంచుమర్తి జన్మదిన వేడుకలు



**కాకినాడ, ఆగష్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మధురానగర్ లో పోరం ఫర్ ఆర్.టి.ఐ జాతీయ ఉపాధ్యక్షులు కాశి బాలయ్య నివాసంలో ఎఫ్. ఆర్. టి.ఐ. పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులుగా, ఎన్నో విశిష్ట సేవలు అందించడంతో పాటు, సమాజ సేవకు కృషి చేస్తున్న కంచుమర్తి కన్నందాసు 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎఫ్.ఆర్.టి. ఐ. రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు టి.ఎల్. గణేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సభ్యులంతా కన్నందాసుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కారం చేశారు. 91 ఏళ్ల కన్నందాసు గతంలో ఎమ్మార్వోగా పనిచేసి పదవి విరమణ చేసి , ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. విధి నిర్వహణలో చేసిన సేవలను సభ్యులంతా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ మహిళా అధ్యక్షురాలు కామిరెడ్డి లలితాదేవి, రాష్ట్ర అధ్యక్షులు భయ్యా రాజేంద్ర కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చలి కామేశ్వరరావు, కాకినాడ జిల్లా అధ్యక్షులు రేవు సుబ్బారావు, సీరం శ్రీను, నందిని తదితరులు పాల్గొన్నారు.

## జనగణన లో కులగణన చేర్చాలి

**నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**

**కామారెడ్డి,ఆగస్ట్ 17.(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణలో బీసీల కులగణన చేపట్టాలని అన్నారు.గత ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీన ఢిల్లీలో జరిగిన కేంద్రమంత్రి మండలి సమావేశంలో జాతీయ జనగణనలో బీసీ కులగణనను కూడా చేపడతామని కేంద్ర మంత్రులు ప్రకటించారు. ప్రధాని మోదీ సైతం కులగనన జరుగుతుందని వెల్లడించారు.ఈ నెల 14న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో బీసీ కులాల ప్రస్తావన లేదు. కేంద్రం బీసీలను నమ్మించి మోసం చేస్తుంది .ఇకనైనా బీసీలకు యూనిక్ కోడ్ కేటాయించి శాస్త్రీయంగా కులగణన చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మరాష్ట్రం లో అధిక జనాబా ఉన్నటివంటి బిసిల లెక్కలు తెల్చాలని అప్పుడే బిసిలకు జనాబా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో ప్రాతినిత్యం ఉంటుందని అన్నారు.

## జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ లీగల్,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** జోగి రమేష్ కుటుంబం తనపై అదనపు వరకట్నం, హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ ఆయన కోడలు మేఘన ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసిన విషయం విదితమే. ఈ కేసులో జోగి రమేష్, జోగి రాము, సోదరి రమా సహా 11 మంది కుటుంబసభ్యులను నిందితులుగా చేర్చుతూ పోలీసులు హత్యాయత్నం, గృహహింస, వరకట్న నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదుచేశారు. దీనిపై తమను అరెస్టు నుండి రక్షణ కోరుతూ జోగి రమేష్ కుటుంబం తరపున సీనియర్ న్యాయవాదులు చోడిశెట్టి మన్మధరావు, ఆదాంకుమార్ విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. దీనిపై సోమవారం డిఫెన్స్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో మేఘనను హత్యాయత్నానికి పాల్పడ్డారన్నది కేవలం అభియోగం మాత్రమేనని ఇందులో సరైన ఆధారాలు లేవన్నారు. వరకట్న వేధింపులకు పాల్పడినట్టు కూడా ఎటువంటి ఆధారాలు లేవన్నారు. పలు కోర్టులు ఇచ్చిన తీర్పులను ఈ సందర్భంగా న్యాయమూర్తికి వివరించారు. మేఘనను మతమార్పిడి చేసేందుకు కుటుంబసభ్యులు బలవంతం చేయలేదని, ఆమెను స్వేచ్ఛగా హిందూ మతసాంప్రదాయాల ప్రకారం ఉండేందుకు వదిలేశారని, ఆమె శ్రీకాళహస్తి దేవస్థానానికి వెళ్లినట్లు ఒప్పుకున్నదని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినేందుకు న్యాయమూర్తి మంగళవారానికి వాయిదా వేశారు.

## ప్రశ్న రావణ్ కస్టడీ పిటీషన్‌పై తీర్పు వాయిదా

**విజయవాడ లీగల్,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** డిప్యూటీ సియం పవన్‌కళ్యాణ్‌ను అనుచిత వ్యాఖ్యలు చేశారని గన్నవరం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న ప్రశ్న రావణ్ అలియాస్ బచ్చలకూర జోసఫ్‌ను కస్టడీ కోరుతూ పోలీసులు గన్నవరంలోని 12వ అదనపు ఫస్టుక్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేసిన విషయం విదితమే. బచ్చలకూరి జోసఫ్ తరపున మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒగ్గు గవాస్కర్ వాదనలు వినిపించారు. ఊపా చట్టం క్రింద నమోదైన కేసులన్నింటిని ఒకే కోర్టు పరిధిలో విచారించాలని జిల్లా న్యాయస్థానం సర్క్యులర్ జారీచేసింది. దీంతో యిరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి కస్టడీపై తీర్పును విజయవాడలోని 2వ అదనపు జిల్లా న్యాయస్థానానికి బదిలీ చేశారు.

## వలివర్తిపాడులో అగ్ని ప్రమాదం.. పురిల్లు దగ్ధం



**గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడులో సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వృద్ధురాలు సాలి నాంచారమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఇంట్లో ఉన్న గ్యాస్ బండకు మంటలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు భారీగా వ్యాపించాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని సామగ్రి సైతం కాలిపోయింది. ఇల్లు నిర్మించుకునేందుకు రూపాయి రూపాయి కూడబెట్టుకున్న నగదు కొంత ఇంట్లో ఉందని, ఆ నగదు కూడా అగ్నికి ఆహుతైందని వృద్ధురాలు నాంచారమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆమెను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


## దోమల ఫాగింగ్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



**విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా ఆరోగ్యశ్రీ అందించే లక్ష్యంగా ప్రత్యేక అధికారి ఎంపీడీవో చిన్న రాట్నాలు ఆదేశాలతో ఈవో హరికృష్ణ కుమార్ ఆరోగ్య శాఖ సౌజన్యంతో దోమల నియంత్రణకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫాగింగ్ మిషన్ ఏర్పాటు చేయటంతో టీడీపీ పార్టీ పెద్దలు క్లస్టర్ ఇంచార్జి నెక్కలపు శ్రీనివాసరావు (డాబా శ్రీను ) తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కె.వి నాగేశ్వరావు, టిడిపి పెద్దలు గరిమెళ్ళ లోకేశ్వరరావు, మురుగుల ప్రసాద్, స్టాలిన్ ఆరోగ్య సిబ్బంది సత్యనారాయణ వీరభద్రరావు తదితరులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

## ముత్తా గోపాలకృష్ణ వారధి కి ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మాంచాలి

### జిల్లా కలక్టరు కి సిపిఎం వినతి



**కాకినాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో మొత్తం గోపాలకృష్ణ వారధికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించాలని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కి సిపిఎం బృందం వినపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సిపిఎం నగర్ కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ముత్తా గోపాలకృష్ణ వారిధిగా పిలవబడుతున్న రైల్వే ఫ్లై ఓవర్ నగరంలో రాకపోకలకు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. అయితే ఆ వారధికి ఇరువైపులా రోడ్లు సక్రమంగా లేకపోవడం వల్ల పరిసర ప్రాంతాల రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ముత్తా గోపాలకృష్ణ ఫ్లైఓవర్ కి ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించి ప్రజల రాకపోకలకు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సిపిఎం జిల్లా నేత దువ్వ శేషబాబ్జి తో పాటు మలక వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## గుడివాడ -విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో గణపతి నవరాత్రి ఉత్సవ రాట ప్రతిష్ట



**గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న గణపతి నవరాత్రి మహోత్సవాల ఉత్సవరాట ప్రతిష్ట కార్యక్రమాలు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, పూజా కార్యక్రమాలు నిర్వహించి ముహూర్త సమయానికి ఆలయ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు, ధర్మకర్తల కమిటీ సభ్యులు, భక్తులు ఉత్సవరాటను ప్రతిష్టించారు. స్వామివారికి పూజా కార్యక్ర మాలు నిర్వహించి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు రాట ప్రతిష్ట పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేష్, ఈవో వాసు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 14 నుండి 22 వరకు స్వామి వారి గణపతి నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని, 23న వారి నిమజ్జన ఊరేగింపు,అక్టోబర్ 4న మహా అన్న సమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకల్లో భక్తులందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యలవర్తి, శ్రీకాంత్, లింగం ప్రసాద్ లు మాట్లాడుతూ.. గుడివాడలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో ఎంతో ప్రసిద్ధ గాంచిన ప్రాచీనమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో దశాబ్దాలుగా స్వామివారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు. ఉత్సవ వేడుకలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో గుడివాడ నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ నవరాత్రి మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు యర్రపోతు అర్జున్, భక్తులు సాయన గాంధీ, రెడ్డి షణ్ముఖ, ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసులు, ముళ్ళపూడి రమణమూర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోసుపల్లి శారద, గొంతుపుల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గుడివాడ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలి -సిపిఎం పార్టీ ప్రజాసంఘాలు..



**గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** సిపిఎం పార్టీ గుడివాడ పట్న కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ గుడివాడ పట్టణం అభివృద్ధి పరుగులు తీస్తుందని ఎమ్మెల్యే గారు పదేపదే చెబుతున్నారు కానీ గుడివాడ పట్టణంలో ప్రధాన డంపింగ్ యార్డ్ సమస్యలతో పాటు మౌలిక సమస్యలు ఉన్నాయి అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన సమస్యలు పరిష్కరించలేదని అందులో ప్రధానమైనది గుడివాడ డంపింగ్ యార్డ్ సమస్య చాలా తీవ్రంగా ఉంది గత పదిహేను నుంచి గుడివాడలో ఇప్పుడున్న డంపింగ్ యార్డ్ కాకుండా కొత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగినాయి కానీ ఎక్కడ కూడా ఆ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం చేయాలని మరొక ప్రధానమైన సమస్య బాపూజీ నగర్ రెండోది గుడ్ మెన్ పేటలో నివసించే వాళ్లకే స్మశానం వాటిక భూ సమస్య కూడా చాలా తీవ్రంగా ఉంది పదేపదే స్మశాన వాటిక స్థలం చూసాం అని అధికారులు చెబుతున్నారు కానీ గుడ్ మెన్ పెట్ట వాళ్ళ స్మశాన సమస్య కూడా ఇంతవరకు పరిష్కారం కాలేదు అలాగే టిట్కో కాలనీలో కూడా స్మశాన పరిష్కారం కాలేదు. కాబట్టి టిడ్కో కాలనీలో కూడా ఒక స్మశాన వాటికి ఏర్పాటు చేయాలి ఏర్పాటు చేస్తే వాళ్ళ సమస్యలు కొంత తీరుతాయి కాబట్టి టిడ్కో కాలనీలో కూడా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని దీనికి ఎమ్మెల్యే ప్రయత్నం చేసి నిధులు తెచ్చి గుడివాడలో ఉన్న ప్రధానమైన ఈ మూడు సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేయాలని సిపిఎం పార్టీగా ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యుడు రేపాని కొండ, ఐద్వా జిల్లా నాయకురాలు పి రజిని, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు యలమర్తి కోటేశ్వరరావు, బొల్లవరపు ప్రసాద్, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.


## ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..



**తిరువూరు,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (APUWJ) రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న అత్యంత చారిత్రాత్మక సంఘంగా పేరుగాంచింది. 1957 ఆగస్టు 17న ఆవిర్భవించిన ఈ సంస్థ, నేటికి 70 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, వృత్తి ప్రమాణాల పెంపుదలకు, వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం అంకితభావంతో కృషి చేస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో తిరువూరులో APUWJ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి చేరుకుని, జర్నలిస్టుల సమస్యలు, కోర్కెలపై ఆర్డీఓ ఏ కుమార్‌కు వినతి పత్రం సమర్పించింది. అనంతరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ అనాథాశ్రమాలను సందర్శించిన జర్నలిస్టులు, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలా కేవలం హక్కుల పోరాటమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి, జర్నలిస్టు వృత్తికి సామాజిక బాధ్యతను జోడించి APUWJ సమాజంలో మంచి పేరు సంపాదించుకుందని ఖాజా మొహిద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అసదుల్లా (ఆంధ్రప్రభ), సీనియర్ జర్నలిస్టులు కె. రామ్మోహన్‌రావు (సాక్షి),మహేష్ (ఆంధ్రజ్యోతి), ఎం. సురేష్ (ఈనాడు), అబ్దుల్ రహమాన్ (ఆంధ్రప్రభ) పాల్గొన్నారు. తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు బద్రి (ఎన్టీవీ), గౌరవ అధ్యక్షులు షేక్ సైదులు (సాక్షి టీవీ), ఉపాధ్యక్షుడు అమిదిపురం మురళి (TV9), ట్రెజరర్ బలుసుపాటి వెంకటేశ్వరరావు (HMTV), బొర్రా శ్రీనివాసరావు (రాజ్ టీవీ) తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నియోజకవర్గ స్థాయి వరకు బలమైన నాయకత్వంతో, అంకితభావం గల కార్యకర్తలతో ఏర్పడిన ఈ సంఘం, జర్నలిజం వృత్తికి ఒక వెన్నెముకగా నిలుస్తోందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఏడు దశాబ్దాల ఈ ప్రస్థానం జర్నలిస్టు సమాజానికి గర్వకారణం, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని యూనియన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.


## లయన్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

### -220 మందికి కంటి పరీక్షలు.. 176 మందికి ఈసీజీ, 2డీ ఎకో



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ప్రత్యేక అధికారి సంపత్ కుమార్, ఆత్మకూరు ఎస్సై మూర్తి అన్నారు. శేరీ నరసన్నపాలెంలో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్స్, శంకర నేత్ర చికిత్సాలయం, సీతామహాలక్ష్మి నర్సింగ్ హోమ్ సహకారంతో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శంకర నేత్ర చికిత్సాలయం కంటి వైద్యురాలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో 220 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన ఏడుగురిని గుర్తించడంతో పాటు 53 మందికి అవసరమైన కళ్లద్దాలను ఉచితంగా అందించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మత్తి సాంబశివరావు తెలిపారు. రుమటాలజీ వైద్యురాలు డాక్టర్ చెన్నుపాటి యోగిత ఆధ్వర్యంలో 122 మందికి కీళ్లవాతం, మోకాళ్ల నొప్పులు తదితర సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ మతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో 43 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కామినేని హాస్పిటల్స్ వైద్యురాలు డాక్టర్ అర్చన ఆధ్వర్యంలో 176 మందికి అత్యాధునిక ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన వారికి త్వరలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడపా అంజిబాబు, యుగేశ్వరరావు, లయన్స్ కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, కోశాధికారి మత్తి రాంబాబు, నండూరి శర్మ, చలసాని వెంకటేశ్వరరావు, కల్లేపల్లి నారాయణరావు, అక్కినేని శ్రీనివాస్ పణీంద్ర, వీరమాచినేని నాగయ్య తదితరులు పాల్గొని వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.

## అరకొర సౌకర్యాలతో బంటుమిల్లి బస్టాండ్ పరిస్థితి..





**కృత్తివెన్ను,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** బంటుమిల్లి నిత్యం బస్టాండ్ నుండి కాకినాడ విజయవాడ గుడివాడ మచిలీపట్నం వైవాక నరసాపురం పల్లెపాలెం పాలకొల్లు ఎటిపొగరు పేరుపాలెం పాండ్రాక వివిధ పట్టణాలు గ్రామాల నుండి ప్రయాణించే ప్రయాణికులు విశ్రాంతి తీసుకునే సిట్టింగ్ బల్లలు సరిగా లేనందున ప్రయాణికులు గంటల తరబడి నిలబడి ఉండవలసి పరిస్థితి ఏర్పడిందని. ఇప్పటివరకు ఉన్న సిట్టింగ్ బల్లలవిరిగిపోయి ఊగిసలాడుతున్నవి అని మచిలీపట్నం వైపు గుడివాడ వైపు భీమవరం నరసాపురం వైపు ఫ్లాట్ ఫారం బోర్డులు ఉన్నప్పటికీ బస్సులు వేరే స్టేజి మీద మరియు దూరంగా నిలుపుట వలన ప్రయాణికులు స్కూల్ కాలేజీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి బస్సు సంబంధించిన స్టేజిపై నిలపాలని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరసాపురం భీమవరం ప్లాట్ ఫామ్ వద్ద స్లాబులేనందున ప్రయాణికులు ఎండలో ఇబ్బందులు పడుతున్నారు మచిలీపట్నం ఆర్టీసీ అధికారులు దీనిని గమనించి షెడ్డు ఏర్పాటు చేయవలసిందిగా ప్రయాణికులు కోరుతున్నారు. వేసవికాలంలో కాకుండా వర్షాకాలంలో కూడా బస్టాండ్ ఆవరణలో తాగునీటి సౌకర్యం లేకుండా పోయింది కుళాయిలు పనిచేయట్లేదు కుళాయిలు ఉన్నప్పటికీ దానిలో నీరు లేక చిన్న పిల్లల సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. కుళాయిలు రిపేరు చేయించి నిత్యం ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టవలసిందిగా ప్రయాణికులు కోరుతున్నారు. పరిశుభ్రత లేని స్త్రీ, పురుష బాత్రూమ్స్ ని గ్రామ రెవిన్యూ మరియు సంబంధిత అధికారులు తనిఖీ చేసి బస్టాండ్ లో బాత్రూమ్స్ పరిశుభ్రంగా ఉండేటట్లు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. బస్టాండ్ ఆవరణలో డస్ట్ పిన్ సౌకర్యం లేక ప్రయాణికులు వాడి పడేసే చెత్తాచెదారం వేరే అవకాశం లేక అక్కడే పడేస్తున్నారు ఆర్టీసీ వారు ప్రతిరోజు బస్టాండు శుభ్రం చేయించి ప్రతి ఫ్లాట్ ఫారం వద్ద డస్ట్ పిన్ ఏర్పాటు చేయవలసిందిగా మరియు బస్టాండ్ లో ప్రయాణికులకు ఒక మినీ బస్సు సమాచారం కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రయాణికుల సౌకర్యాలను తగ్గట్టుగా బస్టాండ్ చూసుకునేందుకు ఒక ఇన్చార్జిని అధికార్ని నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు..

## బి.సి. ల స్మశాన వాటిను అభివృద్ధి చేస్తున్న సుంకర కొండలరావు..



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో కొత్తగా ఎంపికయినా దాసరి కుల సేవా సంఘం అధ్యక్షులు సుంకర కొండలరావు ఆధ్వర్యంలో సోమవారం స్మశాన వాటికను డ్రో జ ర్ తో సదును చేయా స్తుఅభివృద్ధి చేస్తూ న్నారు..ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చేని కొండ బాబు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## పల్లెపాలెం ఉన్నత పాఠశాలలో నగదు పురస్కారాలు



**కృత్తివెన్ను,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం లో గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు పదివేల చొప్పున 30 వేల రూపాయలు నగదు బహుమతిని గ్రామస్తులు అందజేయడం జరిగింది.పరీక్ష ఫలితాల్లో అత్యధికంగా (584) మార్కులు సాధించిన తిరుమాని శాంభవికి పల్లెపాలెం గ్రామం తరపున గ్రామ పెద్దలు 10000 రూపాయలు అందజేయడం జరిగింది. నాగిడి రత్న (568 )మార్కులతో కొల్లాటి మేరీ గ్రేస్ (552 )మార్కులు సాధించి ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచారు వీరికి మండల టిడిపి అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు 10,000 చొప్పున ఇద్దరికీ 20వేల నగదు అందజేయడం జరిగింది.80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ నగదు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీవీ ప్రసాదు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ ఏసు పాదం మురళీకృష్ణ ప్రభ రేఖ దుర్గా జ్యోతి పూర్ణచంద్రరావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మోకా రామకృష్ణ గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం పరిశీలన..



**కృత్తివెన్ను,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం గరిసిపూడి మరియు లక్ష్మీపురం పల్లిపాలెం గ్రామాలలో బెల్ కంపెనీ మచిలీపట్నం వారి సిఎస్ఆర్ ఫండ్స్ నుండి నిర్మించడనికి తలపెట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు క్షేత్రస్థాయి పరిశీలనకు కంపెనీ ప్రతినిధులు విచ్చేసి ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని స్థలాలను సోమవారం పరిశీలించటం జరిగిందనీ దీనికి ముందుగా మన జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు ప్రత్యేకమైన కృషితో బెల్ సంస్థఈ నిర్మాణానికి ఆమోదం తెలిపింది . దీనికిగాను ప్రతి కమ్యూనిటీ హాల్ కి 50 లక్షల రూపాయలు కంపెనీ ఖర్చు పెడుతుంది. దీని నిమిత్తం మండల జనసేన పార్టీ నాయకులు మరియు ఇరు గ్రామాల ప్రజలు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియ చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమల శెట్టి చంద్రమౌళి మండల జనసేన పార్టీ నాయకులు పాశం నాగమల్లేశ్వరరావు పట్టపు శ్రీనివాసరావు గరిక ముక్కు విజయరాజు పసుపులేటి లక్ష్మణ్ నాయుడు కొప్పర్తి శివ భద్ర గిరి తదితరులు పాల్గొన్నారు........

## వీరవల్లి పరిధిలో హైవేపై రహదారి భద్రతపై అవగాహన



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్--16 హైవేపై ఎస్ఐ సత్యం సురేష్ ఆధ్వర్యంలో వాహనదారులు, యువతకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అలాగే మద్యం, మాదకద్రవ్యాల ప్రభావంలో వాహనాలు నడపడం, రాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఎస్ఐ సత్యం సురేష్ సూచించారు. యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని ఆయన కోరారు.

## సైబర్ క్రైమ్స్ పై చైతన్య స్కూల్ లో అవగాహన.....



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** సైబర్ క్రైమ్స్ అవగాహనా కార్యక్రమం సోమవారం పెనుగంచిప్రోలు చైతన్య స్కూల్ నందు ఎస్ ఐ అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.... ఈ కార్యక్రమం లో స్కూల్ చిల్డరన్.. మరియు ఉపాధ్యాయ లు పాల్గున్నారు..

## వైసిపి జిల్లా గిరిజన నాయకుడు మర్యాదపూర్వక కలయిక




**విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ మండల తాసిల్దార్ గా కే లక్ష్మీ కళ్యాణి అవార్డు సాధించడం జరిగింది. వైసిపి గిరిజన సంఘ జిల్లా నాయకులు ధారావత్ శ్రీనివాసరావు పట్టు శాలువాతో సన్మానించారు. కృషి పట్టుదలకు దర్పణంగా తరపునంగా విశేష సేవలు అందిస్తున్నందుకు ఆ దేవదేవుడు సర్వకాల సర్వవస్థలందు ఆయురారోగ్యాలు కలగజేయాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.

# కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్ కి ఎమ్మెల్సీ కేటాయించాలి

## -మంత్రులు సారధి రవీంద్రలకు యాదవ సంఘ నాయకుల విజ్ఞప్తి





**విజయవాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణా కు శాసనమండలి సభ్యత్వాన్ని కల్పించాలని కోరుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా యాదవ్ సంఘం నాయకులు మంత్రులు కేపీసారధి కొలు రవీంద్ర లను విజయవాడ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యాదవ్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రొండి కృష్ణ యాదవ్ సమాజానికి టీడీపీ కి 2024 ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా లో ఉన్న అన్ని నియోజకవర్గాలలో 80 శాతం యాదవులను ఏక తాటిపై నడిపించి కూటమి అభ్యర్థుల విజయనికి కృషి చేసిన విషయాన్ని మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు.అలాగే యాదవ సమాజానికి అందించిన సుదీర్ఘ సేవలను కూడా గుర్తుచేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి సంఘం బలోపేతానికి ఆయన చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరారు. యాదవ్ సంఘం నాయకుల విజ్ఞప్తిపై కేపీ సారథి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు. రొండి కృష్ణ యాదవ్ కూడా ఎమ్మెల్సీగా తన పేరుతో అధిష్టానానికి సూచించాలని కోరారు. సంఘం నాయకుల విజ్ఞప్తిని పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఇద్దరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా యాదవ్ సంఘం ప్రముఖులు బి కె ఎం నాని పల్లపాటి వెంకటరావు( చినబాబు ) గోరిపర్తి రాము కొలుసు రాజాకొలుసు హరిబాబు వంకల సాయివంకల దుర్గారావు లీలా ప్రసాద్ బచ్చుల హరిబాబు జాజుల మహేష్ జోగా బాలకృష్ణ పల్లపోతు శ్రీనివాసరావు లోయ శివాజీ చిదరబోయిన చింతయ్య భట్రాజు రాంబాబు కన్నెపోటి సాయికిరణ్ గంగుమోలు శివన్నారాయణ బోయిన నాగరాజు లంకపల్లి మల్లేష్ కొలుసు మురళి నూనె కళ్యాణ్ డి ఆర్ యాదవ్ బచ్చుల శివ బొమ్మన బోయిన వీరబాబు పచ్చిగోళ్ళ వసంతరావు వీర్ల నరసింహారావు బొక్క సోమయ్య కోరసిక రవి బొమ్మానబోయిన వీరబాబు వివిధ ప్రాంతాల నాయకులు పెద్ద సంఖ్యలో సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుండి నిధులు మేము తెస్తాం.. అభివృద్ధి మీరు చేయండి-ఎంపీ కేశినేని చిన్ని..

- దేవాదాయ శాఖ మంత్రిని ఆలయానికి తీసుకొచ్చి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్తాం
- రాష్ట్రంలోని ప్రసిద్ధ ఆలయాలలో తిరుపతమ్మ ఆలయం కూడా ఒకటని ఎంపీ చిన్ని స్పష్టం.....



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** పెనగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారు మన.రాష్ట్రంలో ప్రధానమైన ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన జగ్గయ్యపేట నియోజకవర్గ పెనుగంచిప్రోలు ప్రాంతం లోని శ్రీ తిరుపతమ్మ ఆలయ పాలకమ ండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమ అభినందన సభ కు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ పాలకమండలి సభ్యులు బాధ్యతలు స్వీకరించి పని అయి పోయిందని అనుకోకుండా ఆలయ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఆలయం మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులు సహాయ సహకారాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉండి కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో కూడా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని అందరూ కలిసికట్టుగా ఉండి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు ఆలయ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిని తీసుకొచ్చి సమస్యలు అన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా కృషి చేస్తానని తెలిపారు తిరుపతమ్మ ఆలయానికి ఉన్న ఆధ్యాత్మిక చారిత్రా త్మక ప్రాధాన్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రసాదం పదకం ద్వారా కూడా నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని ఇప్పటికే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆధ్యాత్మిక టూరిజం బాగా అభివృద్ధి చెందిందని రాబోయే రోజుల్లో దీన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లే దిశగా ఆలయ పాలకమండలి కృషి చేయాలని జగ్గయ్యపేట ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన నియోజకవర్గమని రాబోయే రోజుల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో న్యాయం చేస్తామని కూట మినేతలంతా కలిసికట్టుగా ఉండి ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఎంపీ చిన్ని తెలియజేశారు మరి ముఖ్యంగా తిరుపతమ్మ ఆలయాన్ని ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని ఆలయ చైర్మన్ మరియు పాలక మండలి ఎంపీ చిన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని,ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెంరఘురాం, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తిరుపతమ్మ ఆలయ చైర్మన్ చుంచు రమేష్, జగ్గయ్యపేట రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ కట్ట వెంకట నరసింహారావు, పెనుగంచిప్రోలు మండల పార్టీ ప్ర అధ్యక్షులు చింతల సీతారామయ్య, జనసేన నాయకులు షౌకత్ అలీ,లగడపాటి శంకర్ బిజెపి నాయకు రాలు కల్లూరి శ్రీవాణి, జగ్గయ్యపేట సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చినబాబు, పార్టీ సీనియర్ నాయకులు వేగినేటి గోపాలకృష్ణ మూర్తి, నల్లమోలు శివరామ ప్రసాద్, కర్ల వెంకటనా రాయణ, ఉమ్మినేని పుల్లయ్య బాబు. గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, పొన్నం బాలాజీ, గుమ్మ వెంకటేష్,మాదినేని వెంకట్రావు గింజుపల్లి గోపీచంద్ కూటమి నాయకులు తిరుపతమ్మ ఆలయ పాలకవర్గ సభ్యులు, డిసి చైర్మన్లు సొసైటీ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చైర్మన్ చుంచు రమేష్ బాబు దంపతుల ను సన్మానించిన వారి మిత్రులు





**పెనుగంచిప్రోలు,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన చుంచు రమేష్ బాబు దంపతులను వారి మిత్రులు 10 వ తరగతి 1979- 80 వ సంవత్సరం లో చదువుకున్నమిత్రుల ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభ లో పూల మాల ల తో శాలువాళ్లతో పుష్పగుచ్ఛా ల తో ఘనంగా సన్మానం చేశారు. ముందుగా పరిమి ప్రసాద్ చైర్మన్ రమేష్ బాబు పై రాసిన కవిత్వాలు ప్రేక్షకుల చదివి వినిపించడం జరిగింది. ఎక్కడిఎక్కడి నుండో వచ్చిన మిత్రులు తమ క్లాస్ మెంట్ రమేష్ బాబు కు చైర్మన్ పదవి రావడం అమ్మవారి కీ సేవ చేసేందుకు అవకాశం వచ్చినందు కు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన మిత్రులకు రమేష్ బాబు కృతజ్ఞతలు తెపారు, ఈ కార్యక్రమంలో పరిమి ప్రసాద్ తుమ్మల భాస్కర రావు వంగవీటి శ్రీనివాసరరావు పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి బోళ్ల రవికుమార్ కాకానిప్రసాద్ తునికి పాటి శ్రీ నివాసరరావు గింజుపల్లి రామ్ మోహన్ రావు దూది మెట్ల రామూర్తి కొల్లా దుర్గా ప్రసాద్ పెద్ది శ్రీనివాసరరావు వడ్లమూడి శ్రీనివాస్ తదితరులు వీరి మిత్ర బృందం పాల్గొని రమేష్ బాబు కు అభినందనలు తెలిపారు.

# ప్రాణాలు పోతున్నా...నష్టపరిహారానికి నోచుకోలేదు...!

- పరిహారం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న చంద్రాల,వెల్వడం గ్రామాల బాధితులు
- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన బాధితులు
- పరిహారం కోసం అసెంబ్లీ పాదయాత్ర చేస్తామంటున్న చంద్రాల,వెల్వడం గ్రామాల బాధితులు
- బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని సిపియం డిమాండ్



**మైలవరం,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఏళ్లు గడిచినా నష్టపరిహారానికి నోచుకోలేదని, పరిహారం కోసం ఎన్నాళ్లు ఎదురు చూడమంటారని ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం,చంద్రాల, వెల్వ డం గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులు రెవిన్యూ,ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నిస్తున్నారు.మైలవరం -నూజివీడు ఆర్ అండ్ బి రహదారి విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులు కుటుంబ సభ్యులతో కలిసి తమకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మైలవరం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట బాధితులు నిరాహార దీక్ష చేపట్టారు.పరిహారం కోసం అసెంబ్లీ కి పాదయాత్ర చేస్తామని చంద్రాల,వెల్వడం గ్రామాల బాధితులు హెచ్చరించారు.

**బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి :సిపియం మండల కార్యదర్శి సి హెచ్.సుధాకర్**

రహదారి విస్తరణ పనుల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించా లని సిపియం మండల కార్యదర్శి సి హెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు.2016-17 సంవత్సరంలో మైలవరం -నూజివీడు రోడ్డు విస్తరణ జరిగిందనీ,రహదారి విస్తరణలో చంద్రాల గ్రామంలో సుమారు 65 మంది ఇల్లు,స్థలాలను కోల్పోయారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అనేకమార్లు మైలవరం తహశీల్దార్ కార్యాలయం నుంచి మంత్రి లోకేష్ వరకు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోయాయి తప్పా ఫలితం లేదన్నారు. కొందరికి పరిహారం చెల్లించి, సుమారు 80 కుటుంబాలకు డబ్బులు చెల్లించకుండా వేధింపులకు గురి చేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.చంద్రాల గ్రామంలో 15 మంది నిర్వాసితులు ఇప్పటికీ చనిపోయారని కానీ ప్రభుత్వానికి ఎటువంటి చలనం లేదని అన్నారు. 2016లో అప్పుడు జల వనరులు శాఖ మంత్రి రూ.25 కోట్లు రోడ్డు విస్తరణకు మంజూరు అయినట్లుగా ప్రకటించి ప్రజలకు నష్టపరిహారం చెల్లించకుండానే ఇల్లు తొలగించి రోడ్లు పోశారని,ఇప్పటివరకు మూడు సార్లు రోడ్లు మరమ్మత్తులు గురైన కూడా ప్రజల కు మాత్రం పరిహారం రాకపోవడం ఇంతకన్నా దుర్మార్గం ఇంకొకటి లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, నష్టపరిహారం కోసం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి కాలినడకన అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు ఎస్. అనిల్ కుమార్, శివప్రసాద్, శివకృష్ణ, బాధితులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి వల్లే నాకు ఎంపీపీ అవకాశం వచ్చింది

- మైలవరం మండల అభివృద్ధిలో అప్పుడు- ఇప్పుడు ఎమ్మెల్యే ఒకేలా సహకారం అందించారు
- సభ్యులు సహకారం, అధికారుల సమన్వయం తో మండలాన్ని అభివృద్ధి చేసుకోగలిగాము
- వివాదాలకు తావులేకుండా ఐదేళ్లపాలన విజయవంతంగా ముగించడం ఆనందంగా ఉంది
- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి
- ఎంపిటిసి సభ్యులు, అధికారులను ఘనంగా సన్మానించిన ఎంపీపీ ప్రసన్న రాణి, స్వామి దంపతులు








**మైలవరం,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వల్లే మైలవరం మండల పరిషత్ అధ్యక్షురాలిని అయ్యానని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి అన్నారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభ మందిరంలో ఎంపీడీవో మౌనిక ఆధ్వర్యంలో ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసన్న రాణి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం మరియు మౌలిక వసతుల కల్పన ద్వారా స్థానిక మండలాన్ని మరియు గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసుకోగలిగామని, ప్రజాప్రతి నిధుల సహకారం, అధికారుల సమష్టి కృషితోనే మండలాన్ని అభివృద్ధి చేసుకోగలిగామన్నారు.ఐదేళ్ల పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ప్రసన్న రాణి వెల్లడించారు.మైలవరం మండల అభివృ ద్ధిలో అప్పుడు- ఇప్పుడు ఎమ్మెల్యే ఒకేలా సహకారం అందించారని అన్నారు.ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఐదేళ్లపాలన విజయవంతంగా ముగించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసన్న రాణి ఎంపీటీసీ సభ్యులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతకు ముందు సర్వసభ్య సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారుల తో ఎంపీడీవో రివ్యూ నిర్వహించారు.మండల పరిషత్ పాలకవర్గ సభ్యులకు ఇది చివరి సర్వసభ్య సమావేశం అయినప్పటికీ కొన్ని శాఖ ల అధికారులు గైర్హాజరు కావడం విశేషం. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఎంపీడీవో మౌనిక తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చేసరవసభ్య సమావేశానికైనా అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని హుకుం జారీ చేశారు.రివ్యూలో మండల విద్యాశాఖ అధికారి-2 ఎల్.బాలు నాయక్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ కె.పుష్పలత,ఆర్ డబ్ల్యూఎస్ ఏఇ నవీన్ కుమార్ లు ఆయా శాఖల కు సంబందించిన పూర్తిచేసిన, చేయాల్సిన అభివృద్ధి పనులు, నిధులు గురించి సభ్యులకు వివరించారు. విబిజి రామ్ జి పథకం ఏ పి వో పథకం ద్వారా అమలవుతున్న 319 రకాల పనుల గురించి సభ్యులకు వివరించారు. మ-ఖ్యంగా నీటి సంరక్షణకు అధిక ప్రామినత ఇవ్వడం జరుగుతుందని చెరువుల లోతు,నీటి నిల్వ కుంటలు, ఫారం పాండ్స్, మొక్కల పెంపకం,పండ్లతోటల పెంపకం, డొంక,పుంత రోడ్ల ను గ్రావెల్ రోడ్లుగా మార్చడం, మ్యాజిక్ డ్రైనేజీ నిర్మాణాలు, క్యాటిల్ షెడ్లు, సూపర్ ఎల్ నినో లో ఉపాధి కూలీలకు వారి గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి పనుల గురించి సభ్యులకు తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి పంటల భీమా, ఈ క్రాప్ గురించి సభ్యులకు వివరించారు. చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ప్రియాంక, పంచాయతీరాజ్ ఏఈ రమణమ్మ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల భవన నిర్మాణాల గురించి సభ్యులకు తెలియజేశారు.హార్టికల్చర్ అధికారి రామకృష్ణ,వెలుగు ప్రతినిధి,రెవెన్యూ రీసర్వే డిటి మాట్లాడారు. మైలవరం గ్రామపంచాయతీ ఈవో రఫీ కోతులు పట్టించే విషయంలో ఎదురవుతున్న సమస్యల గురించి సభ్యులకు తెలియజేశారు.

**ఎంపిటిసి సభ్యులు, అధికారులను ఘనంగా సన్మానించిన ఎంపీపీ ప్రసన్న రాణి, స్వామి దంపతులు :** ఎంపిటిసి ల ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్న వేళ వారికి ఈ సర్వసభ్య సమావేశం ఆఖరిది కావడంతో ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి, స్వామి దంపతులు ఎంపిటిసి సభ్యులను,వివిధ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులను, అలాగే మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.పూల దండలు, శాలువ కప్పి షీల్డ్ అందించారు.

**ఎంపీపీ ప్రసన్న రాణి-స్వామి దంపతులకు ఘన సన్మానం:** సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం లో ఎంపిటిసి లు, అధికారులు ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి-స్వామి దంపతులను ఘనంగా సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు రహీమ్, ప్రత్తిపాటి రత్నబాబు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులపై దాడులు ఆందోళనకరం: యూసీపీఐసీ




**విజయవాడ, ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో క్రైస్తవులపై దాడులు, ప్రార్థనా సమావేశాలకు అడ్డంకులు, చర్చిలపై దాడులు జరుగుతున్నాయంటూ యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ (యూసీపీఐసీ) ఆందోళన వ్యక్తం చేసింది. విజయవాడలోని ఓ ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు భంగం కలిగించే ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. దాడులపై వేగవంతమైన విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రార్థనా మందిరాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. “ఏ మతానికి చెందిన వారిపైనా దాడులు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధం. శాంతి, సామరస్యంతో సమాజం ముందుకు సాగాలి” అని డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. డాక్టర్ దేవ దండల అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు క్రైస్తవ మత పెద్దలు, న్యాయవాదులు, యూసీపీఐసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్‌కు సన్మానం

## లాకర్ల ప్రారంభం -- రైతులకు రైతు నేస్తం చెక్కుల పంపిణీ....





**పెనుగంచిప్రోలు,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని కొణకంచి గ్రామ సొసైటీలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్ల సౌకర్యాన్ని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ సోమవారం ప్రారంభించారు. అనంతరం రైతులకు రైతు నేస్తం చెక్కులను పంపిణీ చేశారు.కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి కొణకంచి గ్రామానికి విచ్చేసిన నెట్టెం రఘురామ్ ని గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులు ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా ఆధునిక బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేడీసీసీ బ్యాంక్ పనిచేస్తోందన్నారు. పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన లాకర్ సౌకర్యాన్ని గ్రామీణ ప్రాంతాల్లోనూ అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగానే కొణకంచి సొసైటీలో ఈ సదుపాయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ప్రజలు తమ విలువైన వస్తువులు, ముఖ్యమైన పత్రాలను సురక్షితంగా భద్రపరుచుకునేందుకు లాకర్ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన ఆధునిక బ్యాంకింగ్ సేవలను దశలవారీగా మరింత విస్తరిస్తామని తెలిపారు. రైతుల సంక్షేమమే కేడీసీసీ బ్యాంక్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని రఘురామ్ అన్నారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను అర్హులైన రైతులకు చేరవేసేందుకు బ్యాంక్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రైతులకు రైతు నేస్తం చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ రైతులు, మహిళలు, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కేడీసీసీ బ్యాంక్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజూ ఛైర్‌పర్సన్ శ్రీమతి నెట్టెం దుర్గాభవాని, సొసైటీ డైరెక్టర్లు నర్సింగి శ్రీనివాసరావు, గజ్జి స్వామి పెనుగంచిప్రోలు మండలం మాజీ వైస్ ఎంపీపీ కాకుమాను వెంకట నరేష్ (కన్నయ్య), మాజీ సర్పంచ్ కాసాని శ్రీనివాసరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కసుకుర్తి దశరథ రామారావు , నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కన్నేటి పద్మజ, తెలుగుదేశం పార్టీ నాయకులు కాకుమాను జగదీష్, మాజీ సొసైటీ అధ్యక్షులు కాకుమాను శ్రీనివాసరావు,ఎస్ సి సెల్ నాయకులు లంజపల్లి సాగర్, మైనార్టీ నాయకులు షేక్ కాలం సాహెబ్, బ్రాంచ్ మేనేజర్ లీలావతి, బ్యాంకు అధికారులు, సొసైటీ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188